

ఖర్గేకు ఈసీ షోకాజ్ నోటీస్..
'ఉగ్రవాది' వ్యాఖ్యలపై చర్చ

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



నాదెండ్ల భాస్కరరావు మరణం
రాష్ట్రానికి తీరని లోటు

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 56 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 23-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఇరాన్‌తో చర్చలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

- ఇరాన్‌తో శాంతి చర్చలపై ట్రంప్ ఆశాభావం
- శుక్రవారం శుభవార్త ఉండొచ్చన్న అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేసిన ఇరాన్
- చర్చలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టీకరణ

ఇరాన్‌తో రెండో విడత శాంతి చర్చలపై శుక్రవారం నాటికి 'శుభవార్త' వెలువడొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే 36 నుంచి 72 గంటల్లో చర్చలు పునఃప్రారంభం కావచ్చని ఇవాళ 'న్యూయార్క్ పోస్ట్' కథనాన్ని ప్రచురించింది. దీనిపై ట్రంప్ స్పందిస్తూ - మిగతా 2 లో

## గుజరాత్ పోర్టుకు వస్తున్న నౌకను సీజ్ చేసిన ఇరాన్

- రెండు కంటైనర్లను సీజ్ చేసిన ఐఆర్జీసీ
- పనామా జెండా, లైబీరియా జెండా కలిగిన నౌకల సీజ్
- నౌకలు తమ ఆధీనంలో ఉన్నట్లు ప్రకటించిన ఇరాన్ మీడియా



హార్మూజ్ జలసంధి వద్ద కీలక పరిణామం చోటు చేసుకుంది. గుజరాత్ పోర్టుకు వస్తున్న నౌక సహా రెండు కంటైనర్లను ఇరాన్ సీజ్ చేసింది. కాల్పుల విరమణ గడువును పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ - మిగతా 2 లో

## ఏపీ ప్రజలకు బిగ్ అలర్ట్

ఈ 76 మండలాల్లో తీవ్ర వడగాల్పులు



అసలే వేసవి కాలం.. నిప్పుల కొలిమిలా సూర్యుడు మండిపోతున్నాడు. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో.. ప్రజలు ఎండ వేడికి అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో తాజాగా ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీలు చేసింది. అసలే వేసవి కాలం.. నిప్పుల కొలిమిలా సూర్యుడు మండిపోతున్నాడు. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో.. ప్రజలు ఎండ వేడికి అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో తాజాగా

## కార్యకర్తనుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాకా లోకేశ్ రాజకీయ ప్రస్థానం

లోకేష్ ను రాజకీయాల్లో ప్రత్యర్దులు హేళన చేశారు. విమర్శలతో మానసికంగా ఇబ్బంది పెట్టారు.

ఇపుడు రాజకీయాల్లో తోపుగా మారారు.



రాజకీయ ప్రత్యర్థులకు నిప్పుగా మారారు. రాజకీయాలంటే... ఎన్నో సవాళ్లు.... రాణించడం ఆషామాషీకాదు... వారసత్వ విమర్శలు కుంగదీశాయి. ఎదగాలన్న ఆశతో ఓ అడుగేస్తే... నాలుగు అడుగు వెనుక్కి లాగేసే పరిస్థితులు లోకేష్ ను ముప్పుతిప్పలు పెట్టాయి. తడబడ్డ చివరకు నిలబడ్డాడు. తాజాగా టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రమోషన్ పొందారు. లోకేష్ కు ప్రత్యర్థి పార్టీ నుంచి విమర్శలు.. ఇబ్బందికర పరిస్థితులను ఎదురొడ్డి... పార్టీ అగ్రనేతలను సమన్వయం చేసుకోవడం.. సానుకూల ఆలోచనాధోరణితో యువనేత లోకేశ్ అడుగులేస్తున్నారు. విమర్శకులు సైతం ముక్కున వేలేసుకునే పరిస్థితులు చోటుచేసుకున్నాయి. రాజకీయాల్లో చెలామణి కావాలనే పట్టుదలకు ప్రజావిశ్వాసం తోడైంది. నవతర రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా నిలబెట్టాయి.

# నెలలోగా వైద్య కళాశాలలు ప్రారంభించాలి

## అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

- సంజీవని ప్రాజెక్టు, పాపులేషన్ మేనేజ్‌మెంట్ సీఎం చంద్రబాబు సమీక్ష
- నెలలోగా పీపీపీ వైద్య కళాశాలలు పట్టాలెక్కాలని సంతానోత్పత్తి రేటు 2.1 చేరుకోవడమే లక్ష్యం కావాలని అధికారులకు ఆదేశం
- పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2026-31 త్వరలోనే తీసుకురావాలని




మెడికల్ కాలేజీల పనులు నెల రోజుల్లో ప్రారంభించేలా ఆయా సంస్థలకు అప్పగించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముందుగా ఫేజ్-1లోని 4 మెడికల్ కాలేజీలు మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఫేజ్-2లో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2026-31 త్వరలోనే తీసుకురావాలని నిర్దేశించారు. సచివాలయంలో సంజీవని ప్రాజెక్టు, పాపులేషన్ మేనేజ్మెంట్‌పై ముఖ్యమంత్రి సమీక్ష

రాష్ట్రంలో పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన

# పహల్గామ్ నెత్తుటి జ్ఞాపకం

ఏడాది తర్వాత కూడా వీడని విషాదం..
ప్రధాని మోదీ భావోద్వేగ ట్వీట్
పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది పూర్తి

- 'ఎక్స్' వేదికగా అమరులను స్మరించుకున్న ప్రధాని మోదీ
- ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని స్పష్టీకరణ
- ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్






జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన అత్యంత హేయమైన ఉగ్రదాడికి నేటితో సరిగ్గా ఏడాది పూర్తయ్యింది. 2025 ఏప్రిల్ 22న జరిగిన ఈ దుర్ఘటనలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకరమైన రోజుపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా భావోద్వేగంగా స్పందించారు. దాడిలో మరణించిన వారిని స్మరించుకుంటూ, వారి కుటుంబాలకు దేశం మొత్తం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉగ్రవాదంపై

## తెరుచుకున్న కేదార్‌నాథ్ తలుపులు మోదీ కీలక సందేశం


ఈ ఉదయం 8 గంటలకు భక్తుల సందర్శనార్థం తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయానికి పోటెత్తుతున్న భక్తులు అందరి యాత్ర సుఖమయంగా సాగాలని ఆకాంక్షించిన మోదీ



ఆధ్యాత్మిక ప్రపంచంలో నేడు ఒక పవిత్ర ఘట్టం ఆవిష్కృతమైంది. ఉత్తరాఖండ్‌లోని అత్యంత పవిత్రమైన శ్రీ కేదార్‌నాథ్ ధామం తలుపులు నేడు భక్తుల దర్శనార్థం తెరుచుకున్నాయి. మంచు కొండల నడుమ కొలువైన కేదార్‌నాథ్ ఆలయం నేడు ఉదయం 8 గంటలకు వైభవంగా తెరుచుకుంది. వేద మంత్రోచ్చారణలు, - మిగతా 2 లో

## భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'

పాక్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్!



పహల్గాం ఉగ్రదాడికి ఏడాది జర్మనీ నుంచి పాక్‌కు హెచ్చరికలు జారీ చేసిన రాజ్‌నాథ్ భారత్ సైనిక శక్తి మరింత పెరిగిందని వ్యాఖ్య పహల్గాం ఉగ్రదాడి జరిగి నేటికి సరిగ్గా ఏడాది. పహల్గాం సమీపంలోని బైసరణ్ వ్యాలీలో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జర్మనీ పర్యటనలో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే పాకిస్థాన్‌కు అత్యంత శక్తిమంతమైన హెచ్చరికలు జారీ చేశారు. - మిగతా 2 లో

## ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య

ఖర్గేకు ఈసీ నోటీసులు




- ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్యల ఆరోపణలపై ఖర్గేకు ఈసీ నోటీసు
- 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడికి ఆదేశం
- ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈసీకి ఫిర్యాదు చేసిన బీజేపీ
- తన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారని ఖర్గే వివరణ
- ప్రజలను భయపెడుతున్నారనే ఉద్దేశంతో అన్నానని స్పష్టీకరణ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఉగ్రవాది' అని వ్యాఖ్యానించారన్న

## కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు తీర్పు

స్పందించిన కేటీఆర్




- ఈ తీర్పు ద్వారా కాంగ్రెస్ కుట్రలు కూలిపోయాయన్న కేటీఆర్
- హైకోర్టు తీర్పుతో తెలంగాణ ప్రజలు గెలిచారన్న కేటీఆర్
- భూమిపై గోదావరి పారినన్ని రోజులు కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరపలేరని వ్యాఖ్య

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనిపించేలా హైకోర్టు తీర్పు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# రేవంత్ కెమెరా ముందు దొరికిన దొంగ.!.

కాంగ్రెస్ పై నిప్పులు చేరిగిన కేటీఆర్ ..


- కసబ్ అనేటోడు తీవ్రవాది అనేది ఎంత వాస్తవమో..
- సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు నోటు దొంగ అనేది కూడా అంతే వాస్తవమంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- అంతే కాకుండా ఆర్టీసీ సమ్మెపై కూడా ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు.
- 60 ఏళ్లుగా తెలంగాణకు నీళ్ళు ఇవ్వకుండా దోచుకున్న జల ద్రోహులకు ఈ తీర్పు






తెలంగాణ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఇచ్చిన తీర్పులపై కేటీఆర్ కాంగ్రెస్ పై మండిపడ్డారు. అంతే కాకుండా.. కసబ్ కెమెరాలో ఆధారాలతో దొరికిపోయిన తీవ్రవాది ఏలాగో రేవంత్ రెడ్డి కెమెరాలో దొరికిపోయిన దొంగ అంటూ ఫైర్ అయ్యారు. ఇన్ని ఆధారాలు ఉన్న ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిపై

## కాంగ్రెస్ రాజకీయ కుట్రలు బట్టబయలు చివరకు న్యాయమే గెలిచింది



- ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు వద్దని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- కేసీఆర్, హరీశ్ రావులకు తెలంగాణ హైకోర్టులో ఊరట
- ఇది కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుట్రలను బట్టబయలు చేసిందన్న హరీశ్ రావు
- కక్షసాధింపులు మాని రైతుల ప్రయోజనాలు కాపాడాలని ప్రభుత్వానికి హరీశ్ సూచన

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, - మిగతా 2 లో

అఖండ భూమి

గురువారం 23-04-2026

## ఇరాన్‌తో చర్చలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి – "అది సాధ్యమే" అని బదులివ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌కు అనుబంధంగా పనిచేసే 'తస్నీమ్ న్యూస్' ఏజెన్సీ ఈ మేరకు 'ఎక్స్'లో ఓ పోస్ట్ చేసింది. "ట్రంప్ మళ్లీ అబద్ధం చెప్పారు. శుక్రవారం చర్చలు జరిపే అంశంపై ఇరాన్‌కు ప్రస్తుతానికి ఎలాంటి నిర్ణయం లేదు" అని స్పష్టం చేసింది. శాంతి చర్చలకు మరింత సమయం ఇచ్చేందుకు అమెరికా ప్రకటించిన కాల్పుల విరమణను ట్రంప్ పొడిగించారు. ఈ వ్యూహ మార్పునకు పాకిస్థాన్ నాయకత్వంతో జరిపిన సంప్రదింపులే కారణమని ట్రంప్ పేర్కొన్నారు. "ఇరాన్ ప్రభుత్వం అంతర్గతంగా తీవ్రంగా చీలిపోయింది. పాకిస్థాన్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్ అభ్యర్థన మేరకు.. ఇరాన్ నేతలు ఒక ఏకీకృత ప్రతిపాదనతో వచ్చేవరకు ఆ దేశంపై దాడిని నిలిపివేయాలని నిర్ణయించాం" అని ట్రంప్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. "మా సైన్యాన్ని అప్రమత్తంగా ఉండాలని, దిగ్బంధనాన్ని కొనసాగించాలని ఆదేశించాను. ఇరాన్ ప్రతిపాదన వచ్చేవరకు కాల్పుల విరమణను పొడిగిస్తున్నాను" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు తీర్పు

మొదటిపేజీ తరువాయి – అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, ఈ తీర్పు ద్వారా కూలింది కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలు అని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పుతో ఈరోజు గెలిచింది తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు అన్నారు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు తెలంగాణలో పారుతున్న ప్రతి నీటిబొట్టు కేసీఆర్ చేసిన కృషివల్లే వచ్చిందని అన్నారు. తెలంగాణ భూమిపై గోదావరి పారినన్ని రోజులు కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరపలేరని అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో అందరికీ అసలు విషయం తెలిసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కచ్చితంగా వరప్రదాయిని అన్నారు. రూ.94 వేల కోట్లు ఖర్చయితే రూ.1 లక్ష కోట్లు అని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదని, మూడు బ్యారేజీలు అని తెలిపారు. కాంగ్రెస్ చేసిన కుట్రల వల్ల మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని ఆరోపించారు. రాష్ట్రంలో చెక్ డ్యాంలు బాంబులు పెట్టి పేలుస్తుంటే కేంద్రం ఏం చేస్తోందని ప్రశ్నించారు.

## గుజరాత్ పోర్టుకు వస్తున్న నౌకను సీజ్ చేసిన ఇరాన్

ప్రకటిస్తూనే, పోర్టుల దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందని తెలిపారు. దీనితో ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. ఈ క్రమంలో రెండు నౌకలపై ఇరాన్ ఉదయం కాల్పులు జరిపింది. అలాగే రెండు నౌకలు తమ స్వాధీనంలో ఉన్నట్లు ఐఆర్జీసీ తెలిపింది. ఇందులో ఒక నౌక గుజరాత్ తీరానికి వస్తున్న క్రమంలో చోటు చేసుకుంది. పనామా జెండా కలిగిన ఎంఎస్సీ ఫ్రాన్సిస్కా, లైబీరియా జెండా కలిగిన ఎపామినోండాస్ కార్గో నౌకలు తమ ఆధీనంలో ఉన్నట్లు ఇరాన్ మీడియా ప్రకటించింది. గ్రీస్‌కు చెందిన యూఫోరియా అనే మరో నౌకను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు ప్రకటించింది.

## తెరుచుకున్న కేదార్‌నాథ్ తలుపులు.. మోదీ కీలక సందేశం

మొదటిపేజీ తరువాయి – మేళతాళాల మధ్య సుమారు 51 క్వింటాళ్ల పూలతో అందంగా అలంకరించిన ఈ పుణ్యక్షేత్రం భక్తులకు స్వాగతం పలికింది. స్వామి వారి సందర్శనార్థ ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. మరోవైపు, రేపు విష్ణుమూర్తి నివాసమైన బద్రీనాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకోనున్నాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశాన్ని ఇచ్చారు. చార్‌ధామ్ యాత్ర మన దేశ విశ్వాసానికి, ఐక్యతకు మరియు సుసంపన్నమైన సంప్రదాయాలకు దివ్య ఉత్సవం వంటిదని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరి యాత్ర సుఖమయంగా సాగాలని, బాబా కేదార్ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## భారత్‌ను తాకితే 'డాట్ డాట్ డాట్'

మొదటిపేజీ తరువాయి – "భారత్ తనంతట తానుగా ఎవరిపైనా దాడి చేయదు. కానీ మా పొరుగున ఒకే ఒక దేశం ఎప్పుడూ సమస్యలు సృష్టిస్తుంది. ఆ దేశం భారత్‌ను ప్రమాదంలో పడేయాలని చూస్తే... మన ప్రతిస్పందన 'డాట్, డాట్, డాట్' స్థాయిలో ఉంటుంది" అంటూ పాక్ పేరు ఎత్తకుండానే రాజ్‌నాథ్ గట్టిగా హెచ్చరించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా గతేడాది మే నెలలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి ఆయన ప్రస్తావించారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాక్ భూభాగంలోని 9 ఉగ్రవాద శిబిరాలను, 11 వైమానిక స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఇప్పుడు మన సైనిక శక్తి మరింత పెరిగిందని స్పష్టం చేశారు. ఇటీవల పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'కోల్‌కతాపై దాడి చేస్తాం' అంటూ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కూడా రాజ్‌నాథ్ స్పందిస్తూ, భారత్ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే తగిన బుద్ధి చెబుతామని పరోక్షంగా సమాధానమిచ్చారు.

## రేవంత్ కెమెరా ముందు దొరికిన దొంగ.!

మొదటిపేజీ తరువాయి – కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎవరు ఎవరికి సహాయం చేస్తున్నారో అందరికి తెలుసని కేటీఆర్ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె వెనుక బీఆర్ఎస్ నాయకుల కుట్ర ఉందన్న పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై కూడా కేటీఆర్ సెటైరిక్ కామెంట్స్ చేశారు. గతంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మీ మ్యానిఫెస్టోలో ఉన్న 28వ పేజీలో ఒకసారి చదువుకోవాలన్నారు. కార్మికులు మీరు ఇచ్చిన హామీలే అడుగుతున్నారని కేటీఆర్ అన్నారు. అంతే కాకుండా పీసీ ఘోష్ కమిషన్ పై మండిపడ్డారు. ఇది పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కాదని, పీసీసీ నివేదిక అని గతంలో చెప్పామన్నారు. ఇవ్వాళ హైకోర్టు తీర్పుతో అక్షర సత్యం బైటపడిందన్నారు. నీళ్ళు నిండి పైనుండి పోయినా నిల్చున్న మేడిగడ్డ బ్యారేజ్‌ను పట్టుకొని నానా మాటలు అన్నారన్నారు. 60 ఏళ్లుగా తెలంగాణకు నీళ్ళు ఇవ్వకుండా దోచుకున్న జల ద్రోహులకు ఈ తీర్పు చెంపపెట్టు వంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. నిజం నిలకడ మీద తేలుతుంది అనే నానుడిని తన తీర్పుతో హైకోర్టు మరోసారి నిరూపించిందన్నారు. రాహుల్ గాంధీని తీసుకొచ్చి బ్రిడ్జి చూపించి మొత్తం ప్రాజెక్టు కూలిపోయిందని కాంగ్రెస్ పార్టీ చేసిన చిల్లర ప్రచారాలకు చెంపపెట్టుగా ఈరోజు హైకోర్టు తీర్పు ఉందన్నారు. తెలంగాణ హైకోర్టుకు మా పార్టీ తరపున, తెలంగాణ రైతాంగం తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఇవాళ కూలింది కాళేశ్వరం కాదని.. కేసీఆర్ మీద మీరు చేసిన కుట్రలు, మీ అబద్ధాలు, మీ మోసపూరిత గారడి అంటూ కాంగ్రెస్ పై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఏపీ ప్రజలకు బిగ్ అలర్ట్..

మొదటిపేజీ తరువాయి – ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీలు చేసింది. అసలే వేసవి కాలం.. నిప్పుల కొలిమిలా సూర్యుడు మండిపోతున్నాడు. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో.. ప్రజలు ఎండ వేడికి అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో తాజాగా ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీలు చేసింది. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 76 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. మరో 134 మండలాల్లో వడగాలులు ప్రభావం ఉంటుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిన్న తిరుపతి జిల్లా వరదయ్య పాలెంలో అత్యధికంగా 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 288 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే, ఈరోజు కూడా పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఎండ తీవ్రత, వడగాల్పుల నేపథ్యంలో బయటకు వెళ్లే సమయాల్లో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. నేడు శ్రీకాకుళం జిల్లాలో 19 మండలాల్లో, విజయనగరం జిల్లాలోని 21 మండలాల్లో, అనకాపల్లి జిల్లాలో 15, పార్వతీపురం మన్యంలో మూడు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో నాలుగు మండలాల్లో, పోలవరం జిల్లాలో ఐదు, కాకినాడలో ఆరు, తూర్పుగోదావరి జిల్లాలోని రెండు మండలాల్లో, విశాఖపట్టణం జిల్లాలోని ఒక మండలంలో తీవ్ర వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఒకపక్క ఏపీలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న క్రమంలోనే వర్షాలు సైతం కురుస్తున్నాయి. నిన్న సాయంత్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ వర్షం కురిసింది. పాడేరులో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. అయితే, ఈరోజు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

# ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య

మొదటిపేజీ తరువాయి – ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా, రాజకీయ గౌరవాన్ని దెబ్బతీసేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని ఈసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్‌తో కూడిన ఉన్నత స్థాయి బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి ఖర్గే వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసింది. ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు విషం చిమ్మే వ్యాఖ్యలు చేశారని, రాజకీయాల్లో హద్దులు మీరేవారికి ఒక హెచ్చరికగా నిలిచేలా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, ప్రధానిపై ఖర్గే వాడిన భాష పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహంతో, విచారంతో ఉందని తెలిపారు. "ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని పిలవడం కేవలం ఒక వ్యాఖ్య కాదు, ఇది యావత్ దేశాన్ని అవమానించడమే. ఇలాంటి నీచమైన ప్రవర్తనను సహించలేం" అని ఆయన స్పష్టం చేశారు.

### వివాదం నేపథ్యం.. ఖర్గే వివరణ

మంగళవారం చెన్నైలో జరిగిన ఒక మీడియా సమావేశంలో, ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఖర్గే ప్రధానిని ఉద్దేశించి 'ఉగ్రవాది' అనే పదాన్ని ఉపయోగించడంతో ఈ వివాదం మొదలైంది. అయితే, తన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారని ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. "నేను మోదీని ఉగ్రవాది అని అనలేదు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను భయపెడుతున్నారనే ఉద్దేశంతో ఆ మాట అన్నాను" అని ఖర్గే స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో దేశంలో భయానక వాతావరణం నెలకొందని విమర్శించే క్రమంలోనే తాను ఆ వ్యాఖ్యలు చేశానని ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, ఖర్గే క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ రాజకీయాల స్థాయిని దిగజార్చుతోందని ఆరోపించారు.

# కాంగ్రెస్ రాజకీయ కుట్రలు బట్టబయలు చివరకు న్యాయమే గెలిచింది

మొదటిపేజీ తరువాయి – మాజీ మంత్రి టి. హరీశ్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ తీర్పు కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలను బట్టబయలు చేసిందని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. "ఎన్ని కుట్రలు పన్నినా చివరకు న్యాయస్థానాల్లో న్యాయమే గెలుస్తుందని, సత్యమే నిలుస్తుందని మరోసారి రుజువైంది" అని ఆయన అన్నారు. కేసీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు మాజీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. విచారణ కమిషన్ చట్టంలోని నిబంధనలను ఘోష్ కమిషన్ పాటించలేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరించి జరిపిన విచారణను హైకోర్టు కొట్టివేసిందని హరీశ్ రావు తెలిపారు. వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కమిషన్ చేసిన వ్యాఖ్యలు చెల్లవని, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని కోర్టు స్పష్టంగా చెప్పిందని ఆయన వివరించారు. ఈ తీర్పుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాటకాలు బట్టబయలయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ బురదజల్లుడు ఆపి, దెబ్బతిన్న పిల్లర్ల మరమ్మతులు పూర్తి చేసి రైతుల ప్రయోజనాలను కాపాడాలని హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం 2024 మార్చిలో జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 2025 జులై 31న ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, కేసీఆర్, హరీశ్ రావులను బాధ్యులుగా పేర్కొన్న విషయం తెలిసిందే.మెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటిస్తూనే, పోర్టుల దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందని తెలిపారు. దీనితో ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. ఈ క్రమంలో రెండు నౌకలపై ఇరాన్ ఉదయం కాల్పులు జరిపింది. అలాగే రెండు నౌకలు తమ స్వాధీనంలో ఉన్నట్లు ఐఆర్జీసీ తెలిపింది. ఇందులో ఒక నౌక గుజరాత్ తీరానికి వస్తున్న క్రమంలో చోటు చేసుకుంది. పనామా జెండా కలిగిన ఎంఎస్సీ ఫ్రాన్సిస్కా, లైబీరియా జెండా కలిగిన ఎపామినోండాస్ కార్గో నౌకలు తమ ఆధీనంలో ఉన్నట్లు ఇరాన్ మీడియా ప్రకటించింది. గ్రీస్‌కు చెందిన యూఫోరియా అనే మరో నౌకను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు ప్రకటించింది.

# నెలలోగా వైద్య కళాశాలలు ప్రారంభించాలి

మొదటిపేజీ తరువాయి – నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ, ఆర్థిక, స్వర్ణ గ్రామ- స్వర్ణ వార్డు శాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీలో భాగంగా మెడికల్ కాలేజీలు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, మెడ్ టెక్ ఉత్పాదనలు, స్టార్టప్-ఇన్నోవేషన్, మెడికల్ టూరిజం కింద ఇంటిగ్రేటెడ్ వెల్నెస్ ఫెసిలిటీస్ అందించడం, స్కిల్లింగ్, అమరావతి-వీఈఆర్‌లో మెడిసిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమరావతిలో నేచరోపతి సంస్థ కేంద్ర నెలకొల్పేలా ఆయుష్ శాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని నిర్దేశించారు. ప్రజలకు వైద్య ఖర్చులు భారం తగ్గించేలా ప్రివెంటివ్ హెల్త్ విధానం, సిటిజెన్ హెల్త్ స్క్రీనింగ్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్: ఇందుకోసం పబ్లిక్ హెల్త్ డేటాను వినియోగించుకోవాలని సీఎం అన్నారు. సంజీవని ప్రాజెక్టు కింద ఇప్పటివరకు 1.08 లక్షల మందికి వైద్య సేవలు పొందారని, 2.8 లక్షల మందికి మందులు పంపిణీ చేయగా, 19 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాజెక్టు వేగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవల్ని డిజిటలైజ్ చేసినా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆశించిన స్థాయిలో పనిచేయకుంటే ఫలితాలు రావని దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రజారోగ్య రక్షణకు సంబంధించి ప్రచారం జరగడం లేదని ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గించుకునేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అనీమియా, డయాబెటిస్ వంటి వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉందన్నారు. జనాభా సంరక్షణ దిశగా అడుగులు: జనాభా నియంత్రణ నుంచి జనాభా సంరక్షణ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2.1 నుంచి 1.5కి తగ్గిందని, అత్యధికంగా కడప జిల్లాలో 1.99 ఫెర్టిలిటీ రేటు ఉంటే, అత్యల్పంగా 1.32 విశాఖపట్నంలో నమోదైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫెర్టిలిటీ రేటు 2.1 లక్ష్యంగా ముందుకు వెళ్లాలని లక్ష్యం కన్నా 6 శాతం తక్కువలో ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. తల్లికి వందనం పాపులేషన్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగమేనని చెప్పారు. మన దేశ కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని దీనిని కాపాడుకునేందుకు మైక్రో ఫ్యామిలీ సంస్కృతి విస్తరించకుండా చూడాలన్నారు. జనాభా నిర్వహణ అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. పాపులేషన్ మేనేజ్?మెంట్‌తో పాటు ప్రజారోగ్య రక్షణకు కార్యాచరణ చేపట్టాలన్నారు. సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల ఎక్కువ మంది అనారోగ్యం పాలవుతున్నారని, పోషకాహారం-ప్రివెంటివ్ హెల్త్ పై దృష్టి పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆయుర్వేద, నేచురోపతి చికిత్సా విధానాలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వారి రికార్డుల ఆధారంగా డైట్ ప్యాట్రన్, పోషకాహారం అందించాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# కార్యకర్తనుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాకా లోకేశ్ రాజకీయ ప్రస్థానం

మొదటిపేజీ తరువాయి – తెలుగు దేశం పార్టీలో నెంబర్ టూ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో యువనేత లోకేశ్ రాజకీయ ప్రస్థానంపై యువ నాయకులకు ఆదర్శం. రాజకీయ కుటుంబంలో పుట్టిన లోకేశ్ రాజకీయాలకు వారసుడిగా మారేందుకు చాలాకాలం పట్టింది. తాత ఎన్టీఆర్ స్థాపించిన పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. తెలుగు దేశం పార్టీలో చంద్రబాబునాయుడు అంచెలు అంచెలుగా ఎదిగి...ఆపార్టీకి అధ్యక్షుడిగా... రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రాతినిధ్యం వహించారు. రాజకీయ పదవులు కోరుకుంటే వచ్చేవికావు... ప్రజలు ఆశీర్వదించాలి. పార్టీలో కార్యకర్తలు కోరుకోవాలి. ఈ విధానంతో యువనాయకుడు, చంద్రబాబు కుమారుడు లోకేశ్ ఎదుగుతూ వచ్చారు. కుటుంబానికి తాత ఎన్టీరామారావు, ఆ తర్వాత చంద్రబాబునాయుడు.. వేర్వేరు సందర్భాల్లో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వారు.. కుటుంబానికి బలమైన రాజకీయ పునాది ఉంది. వారసత్వంతో రాజకీయాల్లోకి రావాలా? వ్యక్తిగత ప్రతిభా సామర్థ్యాలతో ప్రజల్లోకి వెళ్లాలా? అనే ప్రశ్నలు లోకేశ్ ను తర్జన భర్జనకు గురిచేశాయి. అపారమైన అవకాశాలున్నాయి.. కొడుకు నాయకుడిగా ఎదిగేస్తాడని చంద్రబాబు పొరపాటున కూడా భావించలేదు.. కొడుకు లోకేశ్ ఎదుగుదలకు చంద్రబాబు ఎత్తుగడ మంచి ఫలితాన్నిచ్చింది. లోకేశ్ రాజకీయాల్లోకి రావాలనే భావన.. పార్టీ నాయకులు, కార్యకర్తల్లో కల్పించారు. కార్యకర్తల అభ్యర్థనతోనే లోకేశ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టేలా చేశారు. ఆంధ్రప్రదేశ్ మనుగడలో తెలుగుదేశం పార్టీ ఓ సంచలనం. సినీగ్లామర్ తో తాత ఎన్టీఆర్ స్థాపించిన రాజకీయపార్టీతో ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. జాతీయ రాజకీయాలను తెలుగుదేశం పార్టీ ప్రభావితం చేసేవిధంగా ఎదిగింది. ఎన్టీరామారావు వ్యక్తిగత పలుకుబడి... సినీగ్లామర్...రాజకీయాల్లో రాణించిన తీరు...అనుసరించిన విధానాలు ప్రజల్లో ప్రత్యేక ముద్రవేసుకున్నారు. సంవత్సరాలు కాదు...దశాబ్దాలు గడిచినా...తెలుగురాష్ట్రాల్లో రాజకీయాల గురించి మాట్లాడాలంటే తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం ముందు... ఆ తర్వాత... అనే ప్రస్తావన తీసుకొస్తారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీరామారావు సెన్సేషన్ క్రియేట్ చేశారు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ ఏకచత్రాధిపత్యానికి పాతరవేశారు. సరికొత్త రాజకీయాలకు బీజం వేశారు. ఆ తర్వాత 1985లో మరోసారి టీడీపీ గెలిచింది. ఆ తర్వాత 1989 ఎన్నికల్లో ఓటమి పాలైంది. ఎన్టీరామారావు చరిష్మాతో 1994 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుదేశంపార్టీ మరోసారి ప్రభంజనం సృష్టించింది. 1994 అసెంబ్లీ ఎన్నికల రత్వాత లక్ష్మీ పార్వతి జోక్యంతో 1995 సెప్టెంబర్ 1 చంద్రబాబు.. ఎన్టీఆర్ నుంచి పార్టీని చాకచక్యంగా లాక్కిని ముఖ్యమంత్రి అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చంద్రబాబు చక్రం తిప్పారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ రోజుల్లోనే పుట్టిన లోకేశ్ ను విద్యావంతుడిగా తీర్చిదిద్దే ప్రయత్నంలో చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ప్రాథమిక విద్యాభ్యాసం హైదరాబాద్ లోనే సాగింది. విద్యావంతుడిగా... ప్రతిభావంతుడిగా రాణించాలని లోకేశ్ ను అమెరికాలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో చదివించారు. అక్కడే నందమూరి బాలకృష్ణ కుమార్తె బ్రాహ్మణితో పాటు... అమెరికాలోనే ఉండి చదువుకున్నారు. 2000-2004 సంవత్సరాల మధ్య అమెరికాలోని కార్నెగీ మెల్లన్ యూనివర్శిటీలో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మాస్టర్ డిగ్రీ పూర్తిచేశారు. మేనరికమే కాదు... చిన్నప్పటినుంచి కలిసి మెలసి ఎదిగిన బ్రాహ్మణి, లోకేశ్ బాబులకు వివాహం జరిపించారు. దీంతో ఎన్టీఆర్ కుటుంబంతో చంద్రబాబు కుటుంబానికి మరింత బంధాన్ని ఏర్పరచింది. చదువు పూర్తయ్యాక వ్యాపార కార్యకలాపాల్లో రాణించాలా? రాజకీయాల్లో రాణించాలా? అనే ప్రశ్నలు చంద్రబాబునాయుడిని ఇబ్బందిపెట్టాయి. కోడలు బ్రాహ్మణికి వ్యాపార కార్యకలాపాలను అప్పగించి.. కొడుకు లోకేశ్ ను రాజకీయాల్లో అడుగుపెట్టేలా చేశారు. 2009 ఎన్నికల సమయంలో పార్టీ ప్రచార కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, టీడీపీ రాజకీయ కార్యకలాపాలను నిర్వహించడం ప్రారంభించారు. లోకేశ్ రాజకీయాల్లోకి వచ్చిన తొలిరోజుల్లో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. బాడీ షేమింగ్, మాటల్లో స్పష్టతలేమి... తడబాటుతో ట్రోలింగ్ కు గురయ్యారు. రాజకీయాల్లో పొరుగు పార్టీల్లోని నేతలకంటే... సొంతపార్టీ నేతల సూటిపోటి మాటలతో లోకేశ్ బాబు మనస్తాపానికి గురయ్యారు. తెలుగుదేశం పార్టీలోనే ఎదిగిన మహిళానేత రోజా... లోకేశ్ బాబును విమర్శలతో మానసికంగా ఇబ్బంది పెట్టారు. నోరుతిరగని మాటలతో అభాసుపాలయ్యారు. జయంతి, వర్ధంతిలకు తేడా తెలియదని, లోకేశ్ బాబు ఓ పప్పు అంటూ... ఎందరో నేతలు హేళన చేశారు. సోషల్ మీడియాలో లోకేశ్ బాబు జీవితంతో చెలగాటమాడారు. తాత ఎన్టీరామారావు పెట్టిన పార్టీలో రాజకీయంగా ఎంట్రీకి తండ్రి చంద్రబాబు విజిటింగ్ కార్డుమాత్రమేనని... లోకేశ్ నిరూపించారు. వ్యక్తిగత ప్రతిభ సామర్థ్యాలతో విమర్శకుల నోళ్లను మూయించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో విభజన రాజకీయాలు ఊహించని మలుపు తిప్పాయి. 2014 ఎన్నికల నాటికి లోకేశ్ తెలుగుదేశం పార్టీలో ప్రధాన కార్యదర్శి హోదాను సంపాదించుకున్నారు. పార్టీ నాయకులతో సమన్వయం, కార్యకర్తల కుటుంబాలకు సంక్షేమాన్ని అందించే కార్యకలాపాలతో ప్రత్యేక గుర్తింపు పొందారు. అమెరికాలో చదువుకున్న అనుభవాన్ని... సంక్షేమ పథకాలు, ఆర్థిక సాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా బదిలీ చేయించే సంచలనాత్మక విధానాలకు లోకేశ్ సూచనలు, సలహాలు పార్టీకి మంచిపేరు తెచ్చిపెట్టాయి. 2017లో ఎమ్మెల్సీ అయి రాష్ట్ర మంత్రి అయ్యారు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నియోజవర్గంనుంచి పోటీచేసి పరాజయాన్ని చవిచూశారు. వ్యక్తిగతంగా ప్రజలకు తెలియకుండా నాయకుడిగా గుర్తించలేకపోయారని లోకేశ్ తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కుమారుడు లోకేశ్ నాయకత్వాన్ని మంగళగిరి ప్రజలు విశ్వసించలేకపోయారు. దీంతో మంగళగిరి ఓటమి లోకేశ్ బాబును పరిపూర్ణ రాజకీయ నాయకుడిగా తీర్చి దిద్దాయి. మంగళగిలో విస్తృతంగా పర్యటించి...నేను మీవాడినేనని...ప్రజల్లో విశ్వాసం చూరగొన్నారు. చేనేత జీవనాధారంగా బతుకుబండిని ఈడ్చుకొచ్చే కార్మికుల కుంటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చారు. తాను ఓడిపోయినా... తండ్రి చంద్రబాబు ఓడిపోయినా..మంగళగిరి అభివృద్ధికి, ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోడానికి దోహదమయ్యాయి. పేద కుటుంబాలను గుర్తించడం, పార్టీ నిధులతోనూ ఆర్థిక సాయం అందించి ప్రజల్లో ప్రత్యేక విశ్వాసం చూరగొన్నారు. లోకేశ్ నాయకత్వ లక్షణాలతో ముగ్ధుడైన చంద్రబాబు నాయుడు తన కొడుకు లోకేశ్ బాబును ఎమ్మెల్సీ చేశారు. మంత్రివర్గంలో చోటు కల్పించారు. ఐటీ, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. 2019నాటి ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధికారాన్ని కోల్పోయినప్పటికీ.. లోకేశ్ బాబు ప్రజల్లోనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రంలో తెలుగుదేశంపార్టీ కనుమరుగైపోయిందనే మాటలు లోకేశ్ ను ఎంతో బాధపెట్టాయి. రాజకీయాల్లో స్వతహాగా రాణించాలని 2024లో చేపట్టిన యువగళం పాదయాత్ర సంచలనంగా మారింది. రాజకీయ జీవితంలో ఒక మలుపునకు కారణమైంది. ప్రజలతో, పార్టీ కార్యకర్తలతో నేరుగా మమేకమవ్వడం, కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడటంలో ఈ యాత్ర కీలక పాత్ర పోషించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చంద్రబాబు నాయుడు కొడుకు అనే కంటే... లోకేశ్ స్వతహాగా ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగించారు. ప్రజల్లో నానాటికీ... క్రేజీనాయకుడిగా రాణించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో దాదాపుగా కనుమరుగు అనుకున్న తెలుగు దేశంపార్టీని బలోపేతం చేశారు. చంద్రబాబు అరెస్టు అనంతర పరిణామాలతో పరిస్థితులు మారాయి. రాజమండ్రి జైలు వద్ద మామ నందమూరి బాలకృష్ణ, లోకేశ్ బాబు కలిసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను స్వాగతించిన ఘట్టం రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పునకు కారణమయ్యాయి. 2024 ఎన్నికల నాటికి లోకేశ్ పరిపూర్ణతగల నాయకుడిగా ఎదిగారు. సెన్సేషన్ క్రియేట్ చేశారు. మంగళగిరి ప్రజలే కాదు... యావత్తు ఆంధ్రప్రదేశ్ లోకేశ్ బాబును

# పహల్గామ్ నెత్తుటి జ్ఞాపకం..

మొదటిపేజీ తరువాయి – భారత్ తన పోరాటంలో ఎప్పటికీ వెనకడుగు వేయదన్నారు. "గతేడాది ఇదే రోజున జరిగిన దారుణమైన పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులను స్మరించుకుంటున్నా. వారిని ఎన్నటికీ మరచిపోలేము. ఈ నష్టం నుంచి కోలుకుంటున్న మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఒక దేశంగా మనం దుఃఖంలోనూ, సంకల్పంలోనూ ఐక్యంగా నిలబడ్డాం. భారతదేశం ఏ రూపంలోనూ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఉగ్రవాదుల హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావు" అంటూ ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

### ఏడాది క్రితం ఏం జరిగింది?

గతేడాది ఏప్రిల్ 22న దక్షిణ కాశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పహల్గామ్‌లోని బైసన్ పచ్చిక బయళ్లలో ఈ దారుణం చోటుచేసుకుంది. పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఒక స్థానికుడితో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 25 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి దేశవ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం కఠిన చర్యలు చేపట్టింది. దాడి జరిగిన కొన్ని రోజులకే, మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ భూభాగంలో సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో వందకు పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టి పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక పంపింది. అంతేకాగాక పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు పారిపోకముందే వారిని మట్టుబెట్టేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టింది. ఈ రెండు ఆపరేషన్ల ద్వారా ఉగ్రవాద చర్యలను సహించేది లేదని భారత్ ప్రపంచానికి స్పష్టమైన సంకేతం ఇచ్చింది.

అఖండ భూమి

గురువారం 23-04-2026

# తూర్పు లక్ష్మీపురంలో జనగణనపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

ఈనెల 16 నుండి 30 వరకు జరిగే స్వీయగణనలో ప్రజలు భాగస్వాములు కావాలి

ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**ఏలేశ్వరం, ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో జనగణనపై అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మరియు ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోటమోహన్ పాల్గొన్నారు.ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభమై 30వ తేదీ వరకు జరగనున్న సెన్సెస్ 2027 జనగణనలో భాగంగా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎంపీపీ బుజ్జి తెలిపారు.ప్రజలందరూ విధిగా స్వీయ గణనలో అధికారులకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యిజనగిరి ప్రసాద్,పంచాయతీ అభివృద్ధి అధికారి వీరబాబు,సచివాలయ సిబ్బంది,ఆశా వర్కర్లు,అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాన్ శామ్యూల్ పదవీ విరమణ సన్మానసభ



**త్రిపురాంతకం ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ శ్రీ కొత్తపల్లి శామ్యూల్ జవహర్తో కలిసి పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ, జాన్ శామ్యూల్ తమ సేవా కాలంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, క్రమశిక్షణతో పాటు విలువలను బోధించిన గొప్ప గురువుగా నిలిచారని కొనియాడారు. ఆయన రిటైర్మెంట్ అయినప్పటికీ, విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు ఆదర్శమని, ఆయన పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, కానీ సమాజ సేవకు ఆరంభమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కమిషన్ మెంబెర్స్ పాకనాటి గౌతమ్ రాజు , దాసు , రామాంజనమ్మ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు మరియు త్రిపురాంతకం మండల నాయకులు...

# ఈ నెల 27 న అన్నవరంలో శ్రీ అనంతలక్ష్మి సత్యదేవుని దివ్య కళ్యాణ మహోత్సవం

ప్రచారం చేపట్టిన సత్యదీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు





**ఏలేశ్వరం, ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రం అన్నవరంలో ఈ నెల 27 తేదీన జరగనున్న శ్రీ అనంతలక్ష్మి సత్యదేవుల దివ్య కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని ఆలయ చైర్మన్ ఐ.వి.రోహిత్,ఈవో నల్లం సూర్య చక్రధరరావు ఆదేశాల మేరకు ఆహ్వాన పత్రికలు భక్తులకు అందజేస్తున్నానని సత్యదీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణ బాబు తెలిపారు.ఈనెల 26వ తేదీ నుండి మే 2వ తేది వరకు అన్నవరం పుణ్యక్షేత్రంలో అనంతలక్ష్మి సత్యదేవుల దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత రమణీయంగా నిర్వహించబడుతోందని తెలిపారు.దీనిలో భాగంగా బుధవారం పెద్దనాపల్లి,యర్రవరం,తిరుమాలి,ఏలేశ్వరం,లింగంపర్తి, భద్రవరం,సిరిపురం,చిన్నింపేట గ్రామాలలో స్వామివారి కళ్యాణ ఆహ్వాన పత్రికలను భక్తులకు అందజేస్తూ ప్రచారం చేపట్టారు.ఈ నెల 26 న ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి స్వామి అణివేటి మండపం వద్ద స్వామి అమ్మవారిని పెళ్ళికొడుకు పెళ్ళికుమార్తె చేయడం,రాత్రి 7 గంటలకు ఎదుర్కోలు ఉత్సవాలు, 27.4.26 సోమవారం రాత్రి 9 గంటలకు శ్రీ అనంతలక్ష్మి సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుందని,భక్తులందరూ స్వామి కళ్యాణాన్ని చూసి తరించాలని కృష్ణబాబు తెలిపారు.కళ్యాణం గురించి భక్తులకు వివరిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేసారు.అలాగే ఈ నెల తేదీ గురువారం సాయంత్రం 4 గంటల నుండి కొండ దిగువన తొలి పాదాల వద్ద నుండి రథోత్సవం జరుపబడుతుందని భక్తులు గమనించాలని కోరారు.మే 2 శనివారం రాత్రి 7 గంటల నుండి నిత్య కళ్యాణ మండపం వద్ద స్వామి అమ్మవార్ల శ్రీ పుష్పయాగం మహోత్సవంలో భక్తులు పాల్గొనాలని స్వామి అమ్మవారు ఆశీస్సులు పొందాలని కృష్ణబాబు తెలియజేశారు ఈ ప్రచారంలో భక్తులు సూర్యావతి,గంగాపార్వతి,వీరబాబు,ఈశ్వరరావు,నాగలక్ష్మి తదితర భక్తులు పాల్గొన్నారు.

# నందికొట్కూరు మార్కెట్ యార్డు అభివృద్ధికి పూర్వ వైభవం...మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం.ప్రసాద్ రెడ్డి..!!



**నందికొట్కూరు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** గత ఐదేళ్ల వై.సీ.పీ పాలన నందికొట్కూరు మార్కెట్ యాడ్ అభివృద్ధిని విస్మరించింది.మార్కెట్ యార్డు అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అన్నారు.నందికొట్కూరు పట్టణంలోని మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులతో,మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం.ప్రసాదరెడ్డి సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో చేపట్టి మధ్యలోనే ఆగిపోయిన కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అన్నారు.కొన్ని గోదాములు మరమ్మతులకు గురయ్యా యని,వాటిని రిపేరి చేశామని చెప్పారు.ఏ.సీ గోదాము నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు,యార్డ్ మెంబర్షిప్,తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బనపల్లి లో మంచినీరు అందక ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు



**అల్లవరం ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బెండమూర్లంక గ్రామ పంచాయతీ పరిధిలో రెబ్బనపల్లి గ్రామంలో మంచినీరు అందక ప్రజలు ఇబ్బందులకి గురవుతున్నారు. ఆ గ్రామంలో మంచినీరు ట్యాంకు 40 వేల లీటర్లు. కెపాసిటీ. ఉన్నప్పటికీ కొంతమంది విద్యుత్తు మోటార్ల ద్వారా సొంత టెక్నాలజీ తో పైపులు అమిర్చి నీరు ఎవరికి వారే విద్యుత్ మోటర్ ద్వారా లాగేస్తూ గ్రామంలో సగానికి పైగా ప్రజలకు మంచినీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో గ్రామపంచాయతీ అధికారులు విద్యుత్ మోటర్ లు పై చర్య చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వేసవి కాలం రావడంతో. ఇకముందు మంచినీరు అందక ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు గనుక మండల స్థాయి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు. గ్రామపంచాయతీ కార్యదర్శి. రెబ్బనపల్లి గ్రామ ప్రజలు పడుతున్న మంచినీరు సమస్యను విద్యుత్ మోటర్ లు తొలగించి ప్రజలకు మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆరోపించారు.

# నంద్యాల లో స్విమ్మింగ్ పూల్ నిర్మిస్తాం నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి...!!

స్విమ్మింగ్ విజేతల అభినందన సభలో నంద్యాల ఎం.పీ,డాక్టర్,బైరెడ్డి.శబరి...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఒక అత్యాధునిక స్విమ్మింగ్ పూల్ మంజూరు చేయిస్తామని తద్వారా జిల్లా నుంచి జాతీయ,అంతర్జాతీయ స్థాయి స్విమ్మర్లను తయారు చేస్తామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,టీ.డీ.పీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి.శబరి తెలిపారు.జగ్గయ్యపేటలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ లో విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కాశీపురం.ప్రభాకర్ రెడ్డి,వి.మధుసూదన్ రెడ్డిల అభినందన సభకు నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.నంద్యాల శ్రీ రామకృష్ణా పి.జి కళాశాలలో డాక్టర్,.జి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభకు నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ నేను చిన్నప్పటి నుంచి స్విమ్మర్ నే జాతీయ స్థాయి పోటీల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహించాను.స్విమ్మింగ్ చేయడం వల్లనే నేను ఆరోగ్యంగా ఉన్నాను.మీ పిల్లలకు ఈత నేర్పించడం మీరిచ్చే గొప్ప బహుమతి.స్విమ్మింగ్ లో రాణిస్తే స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు సాధించ వచ్చు.ఆరు పదుల వయసులో ప్రభాకర్ రెడ్డి ఇంత ప్రతిభ చూపడం అద్భుతం స్విమ్మింగ్ విజేతలను సన్మానించడం నాకు దక్కిన గౌరవం అన్నారు.నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఒక ప్రొఫెషనల్ స్విమ్మింగ్ పూల్ మంజూరు చేయిస్తాం.నంద్యాల నుంచి స్విమ్మింగ్ లో జాతీయ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేద్దాం.మా నాయకుడు చంద్రబాబు నాయుడు క్రీడలకు అపారమైన ప్రోత్సాహం ఇస్తున్నారు.శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్,రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ స్విమ్మింగ్ మీద మక్కువతో తన ఇంట్లోనే ఒక స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశామన్నారు.రోజూ స్విమ్మింగ్ చేస్తే మీ ఆరోగ్యం మీ గుప్పిట్లో ఉన్నట్లే అన్నారు.కాశీపురం ప్రభాకర్ రెడ్డి ఒక ప్రతిభా వంతమైన రచయితగా తెలుసు అనీ,అయితే ఈత లో ఇంత గొప్ప ప్రవీణుడని తెలియదన్నారు.ఈ కార్యక్రమంలో మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి.శ్రీకాంత్ రెడ్డి,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ నరహరి.విశ్వనాథ రెడ్డి,డా,రాకేష్ రెడ్డి,తదితరులు ప్రసంగించారు.

# సకాలంలో పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి” రెవెన్యూ ఆఫీసర్ పొత్తూరి సుబ్బారావు





**చిలకలూరిపేట ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** మున్సిపాలిటీలో ముందస్తు ఆస్తిపన్ను చెల్లింపుల ప్రక్రియ జోరుగా సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 5% రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు పురప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం భోజన సమయానికే సుమారు 9 లక్షల రూపాయల ఆస్తిపన్ను మున్సిపల్ ఖజానాకు జమ అయింది. ఇందులో ముఖ్యంగా ఐటీసీ సంస్థ రూ. 7,28,750/-అంజుమన్ ఏ ఇస్లామీయ కమిటీ వారు (మర్కస్ మసీదు కాంప్లెక్స్ సంబంధించి రూ. 55,000/- రూపాయలను సెక్రెటరీ అహమ్మద్ చెల్లించారు, మైలవరపు శివానంద కుమార్ విశ్వనాథ్ సెంటర్ సమీపంలోని వారి షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించి రూ. 73,000/ రూపాయలు ,?తేలప్రోలు రామమూర్తి: రూ. 63,000/- వేల రూపాయలు చెల్లించిన వారికి రెవెన్యూ ఆఫీసర్ పొత్తూరి సుబ్బారావు రసీదులు అందజేశారు, 5%పన్ను రాయితీ పై ?అధికారుల విస్తృత ప్రచారం ... మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు ఆదేశాల మేరకు, రెవెన్యూ ఆఫీసర్ పొత్తూరి సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గిరిబాబు, ఖాదర్ లు మరియు అడ్మిన్ సెక్రెటరీలు తదితర రెవెన్యూ సిబ్బంది పట్టణంలో జీపులు ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచారం నిర్వహించడమే కాకుండా విద్యాసంస్థలు, వ్యాపార, పారిశ్రామిక వర్గాలు మరియు గృహ యజమానులకు ముందస్తు పన్ను చెల్లింపు వల్ల కలిగే ప్రయోజనాలను స్వయంగా వెళ్లి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ 5% రాయితీ అవకాశం ఏప్రిల్ 30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. 5 శాతం పన్ను ఆదా అవ్వడమే కాకుండా, భవిష్యత్తులో పడే ఆలస్య రుసుము పెనాల్టీ భారం తప్పుతుందని అవగాహన కల్పించి ఆస్తి పన్ను వసూలకు కృషి చేయడం జరుగుతుందని రెవెన్యూ ఆఫీసర్ సుబ్బారావు పేర్కొన్నారు, పన్ను చెల్లింపుదారులు ?మున్సిపల్ కార్యాలయంలోని నగదు కౌంటర్ వద్దనే కాకుండా ?స్థానిక వార్డు సచివాలయాల వద్ద కూడా చెల్లించి తగు రసీదులు పొందవచ్చునని తెలిపారు, అదే విధముగా ఆన్లైన్ లో చెల్లించాలంటూ ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ అధికారిక వెబ్సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా కూడా చెల్లించవచ్చు, పాత బకాయిలు ఏవైనా ఉంటే వాటిని కూడా వెంటనే క్లియర్ చేసుకుని, పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ సుబ్బారావు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సెక్రెటరీలు సుల్తాన్,మాధవి, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు...!! సి.పి.ఐ(ఎం.ఎల్) బరేషన్

నక్సల్బారి స్ఫూర్తితో కొత్త పోరాటాలకు సిద్ధం కావాలి....!!

సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్

నందికొట్కూరు పట్టణంలో ఘనంగా సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్

57 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు...!!




**నందికొట్కూరు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు-లెనినిస్టు) లిబరేషన్ 57వ ఆవిర్భావ దినోత్సవాన్ని సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.కొత్త బస్టాండ్ నుండి పటేల్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు.అనంతరం పటేల్ సెంటర్లో జెండా ఆవిష్కరణ చేసి కామ్రేడ్ చారుమజుందార్,కామ్రేడ్ వినోద్ మిశ్రా పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి.వెంకటేశ్వర్లు,ఏ.ఐ.ఎస్.ఏ రాష్ట్ర కార్యదర్శి స్వామిదాసు గారి.నాగార్జున,మహిళా సంఘం నాయకురాలు ఎస్.బీ.బీ మాట్లాడుతూ సి.పి.ఐ(ఎం.ఎల్) పార్టీ నక్సల్బారి రైతాంగా పోరాట స్ఫూర్తితో ఏప్రిల్ 22,1969 ఏర్పడి ప్రజా ఉద్యమాలను ముందుకు నడిపిస్తూ వస్తోందని గుర్తు చేశారు.అమెరికా-ఇజ్రాయిల్,ఇరాన్ లేబన్ పై చేస్తున్న యుద్ధాన్ని ఖండించారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం నిర్మించడం అత్యవసరమన్నారు.అమెరికా ఇజ్రాయెల్ చేస్తున్న దేశంలో ఒకవైపు కార్మికులు,రైతులు,విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తుండగా,మరోవైపు ప్రభుత్వ విధానాలు కార్పొరేట్లకు అనుకూలంగా మారుతున్నాయని కొత్త లేబర్ కోడ్లు,వ్యవసాయంపై ప్రభావం చూపే వాణిజ్య ఒప్పందాలు,గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీన పరచడం వంటి అంశాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.దళిత గిరిజన ఆదివాసి హక్కుల కోసం సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందని నిజమైన సార్వభౌమ,లౌకిక,సామ్యవాద దేశాన్ని నిర్మించడం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ(యమ్.యల్)లిబరేషన్ ఉమ్మడి జిల్లా నాయకులు టి.నరసింహులు,కాటేపోగు.స్వామన్న,వేల్పుల.ఏసన్న లింగాల.శ్రీనివాసులు పిక్కిలి.మాధవ నాయుడు,మండ్ల.శ్రీనివాసులు మహబూబ్ బాషా,ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా నాయకురాళ్ళు ఎస్.బి.బి,పి.మణికుమారి,ఎస్.నూర్జహా,వేల్పుల. రాణమ్మ,నవ్వే సాని,శాంతి బాయ్,ఎస్.షకీరా,శాలబి,పసలిం సుల్తాన్,ఆర్.వై.ఏ, నాయకులు లింగాల.శివకుమార్,దావీదు, శాంతిరాజు,తదితరులు పాల్గొన్నారు.


# వైయస్సార్సీపి రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ తండ్రి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. రేపల్లె, ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** రేపల్లె రూరల్ మండలం గుడ్డికాయలంక గ్రామంలో ఆది శేషారావు ఇల్లు అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఈ విషాదకర సంఘటన తెలుసుకున్న వైయస్సార్సీపి (గా=జూ) రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ పీటా నాగమోహన్ కృష్ణ గారి తండ్రి పీటా భాస్కరరావు వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితులతో మాట్లాడి జరిగిన నష్టాలను తెలుసుకున్న శ్రీ పీటా భాస్కరరావు , వారికి ఆర్థిక సహాయం అందజేశారు. “కష్ట సమయంలో పార్టీ అన్ని విధాలుగా మీకు అండగా ఉంటుంది. మీ కుటుంబం త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము” అని హామీ ఇచ్చారు. వైయస్సార్సీపి పార్టీ స్థానిక సమస్యలపై ఎల్లప్పుడూ బాధితుల వెంట నిలబడి సహాయం చేస్తూ, ప్రజాసేవలో ముందుండటానికి కృషి చేస్తోందిఅన్నారు. ఈ కార్యక్రమంలో నిజాపట్నం మండల కన్వీనర్ ఎర్లగడ్డ వెంకట రాంబాబు, వైయస్సార్సీపీ నాయకులు అద్దంకి వెంకటేశ్వర్లు, దాసరి సుందరయ్య, యరగల్లా రామకృష్ణ, పేరం నాంచారయ్య, ఎర్రగళ్ల మల్లేశ్వరరావు, సూర్య ప్రకాష్, శ్రీనివాసరావు, రాంబాబు,సుబ్బారావు. తదితరులు పాల్గొన్నారు.


# పిన్నెల్లి గ్రామంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**మాచవరం ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిడుగురాళ్ల ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి సూచించారు. బుధవారం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామ సచివాలయంలో ఐసిడిఎస్ పిన్నెల్లి సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత మొదటి మూడు సంవత్సరాలు 85% ఎదుగుదల ఉంటుందని ఆ సమయంలో ఎటువంటి ఆరోగ్య నియమాలు పాటించాలో వారికి తెలియజేశారు పిల్లలకు సెల్ ఫోన్లు నిషేధిస్తూ తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడిపేలా చూసుకోవాలన్నారు చిన్ననాటి నుండే సెల్ ఫోన్ కు దూరంగా ఉండటం వల్ల ఎటువంటి అనారోగ్యం ఉండదు అన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కార్యకర్తలు చే ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కోటేశ్వరి డీసీపీఓ యూనిట్ నుండి కన్వీనర్ శ్రీనివాసరావు అలాగే అంగనవాడి కార్యకర్తలు గ్రామ పెద్దలు గర్భిణీ స్త్రీలు చిన్నారులు పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు పోషణ పక్వాడ పై ప్రత్యేక రంగవల్లి వేశారు

# గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన ఘటన





**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. రేపల్లె, ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** రేపల్లె రూరల్ మండలం గుడ్డికాయలంక గ్రామంలో ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన ఘటన సంభవించింది. ఈ సంఘటనలో ప్రభావితమైన కుటుంబానికి సహాయం చేయడం కోసం తెలుగుదేశం పార్టీ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్గారి సోదరుడు అనగాని శివప్రసాద్ గృహాన్ని సందర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల టిడిపి అధ్యక్షులు తాత ఏడుకొండలు, డిసి ఎర్రగళ్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి ఎర్రగళ్ల వీరయ్య, కేశన్ రామకృష్ణ గౌడ్ మరియు గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు

# జర్నలిస్టు కాటెపోగు.స్వామన్నను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు..!!



**నందికొట్కూరు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో గత నెల 31న జర్నలిస్ట్ కాటేపోగు.స్వామన్న పై దాడి జరిగింది.ప్రాణపాయ స్థితిలో కర్నూలుకు వెళ్లి వైద్యశాలలో చికిత్స పొంది ఆరోగ్యం బాగా అయిన తర్వాత ఇంటికి తిరిగి వచ్చారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమ్ రాజు,సగ్గేల.విజ్జి,మెడికల్ షాప్ కె.నాగన్న,స్వామన్న ఇంటికి వెళ్ళి పరామ ర్శించారు.అనంతరం ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబానికి అన్ని విదాలుగా ఆరోగ్య పరంగా అండగా ఉంటామని వారు కె.స్వామన్నకు హామీ ఇచ్చారు.

# 26న హాలో కార్మికబి చలో తిరుపతి- ఏ ఐటియుసి



**పత్తికొండ ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఏఐటియుసి మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం స్కూటర్ ర్యాలీ కార్యక్రమాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పి రామచం ద్రయ్య జెండా ఊపి ప్రారంభించారు. స్కూటర్ ర్యాలీ అనంతరం ఏఐటియు సి జిల్లా అధ్యక్షుడు ఎన్.కృష్ణయ్య సిపి ఐ మండల కార్యదర్శి యు.కారుమంచి ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యద ర్శులు జి.నెట్టికంటయ్య .హెచ్.రంగన్న లు మాట్లాడుతూ కార్మికులు ప్రాణత్యా గాలతో సాధించుకున్న కార్మికచట్టాలను మోదీ ప్రభుత్వం కాలరాసిందని వారు విమర్శించారు. పెట్టుబడుదారుల ప్ర యోజనాలే లక్ష్యంగా29 చట్టాల రద్దు చే సి నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చిందన్నారు.దీనివల్ల కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని,కార్మికులు క ట్టుబానిసలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఫిబ్రవరి 12వ తేదీన జ రిగిన సార్వత్రిక సమ్మెలో కోట్లాదిమంది కార్మికులు పాల్గొన్నారని అయినా నరేం ద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదన్నారు. కార్మిక కోడుల కారణంగా కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హ క్కు కోల్పోతారన్నారు.అందుకే కార్మిక వర్గం కదలాలని పోరాటాలకు సమాయ త్తం కావాలని పిలుపునిచ్చారు.ఏఐటి యుసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 18 వ మహాసభలు ఈనెల 26 నుండి 28వ తేదీ వ రకు తిరుపతిలో జరుగునున్నాయని ఈ మహాసభలలో గడిచిన మూడేళ్లలో కార్మిక వర్గం సాగించిన పోరాటాలు స మీక్షించుకొని రాబోయే కాలంలో నిర్వ హించాల్సిన పోరాట కార్యక్రమాలకు రూపకల్పన చేస్తారని వివరించారు. కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమస్యల పోరాటాలకు రూపకల్పన చేస్తుందని అందుకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున కద లి రావాలని మహాసభలు జయప్రదం చేయడానికి కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూ కా గౌరవ అధ్యక్షుడు బి.మాదన్న, సిపి ఐ మండల సహాయ కార్యదర్శి కే.పెద్ద వీరన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు,చేతి వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం కారన్న, ప త్తికొండ పాతపేట.కొత్తపేట,జొన్నగిరి సం ఘం కార్మికులు సుంకన్న, చిన్న నాగన్న, శేఖరు,రాజా.గుంత లింగప్ప.కావలి సు ధాకర్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నా రు.

# వైభవంగా స్వర్ణరథోత్సవం











**శ్రీశైలం ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది. ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో సంప్రదాయ నృత్యం, ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి కె. వెంకటేశ్వరరావు, అర్చకస్వాములు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# తూర్పు లక్ష్మీపురంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి.**

**పెయ్య దూడలు ఉత్పత్తి ద్వారా పాడి రైతులు ఆర్థిక వృద్ధి చెందాలన్న ఎంపీపీ బుజ్జి**





**ఏలేశ్వరం, ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్,రాష్ట్ర పాడి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి హాజరయ్యారు.ముఖ్యంగా పాడి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా ఒక సంవత్సరం లోపు వయస్సు ఉన్న 40 పెయ్య దూడల ప్రదర్శన చేపట్టారు.ప్రదర్శనలో పాల్గొన్న 40 పెయ్య దూడలకు ఏలిక పాముల నివారణకు మందును దూడలకు అందించారు.అనంతరం లేగ దూడల పోటీలను నిర్వహించారు.ప్రధమ స్థానంలో వీరంరెడ్డి దొరబాబు,ద్వితీయ స్థానంలో పేరుపురెడ్డి సూరిబాబు,తృతీయ శ్రేణిలో మజ్జి శ్రీనుబాబులకి సంబంధించిన లేగ పెయ్య దూడల గెలుపొందగా ఆయా రైతులకు నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ప్రదర్శనకు వచ్చిన లేగ దూడలకు లీవర్ టానిక్స్,మినరల్ బ్లాక్స్ అందించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ రైతులు తమ పాడిపశువులను పెంపొందించే దిశగా పశుసంవర్ధక శాఖ సూచనలు పాటించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అండగా ఉండాలనే ధ్యేయంగా పెయ్య దూడలు ఉత్పత్తి పథకం ద్వారా రైతుకు ఎదసూది 150 రూపాయలు మాత్రమే అందిస్తుందని తెలిపారు.ప్రతి రైతు పాడి పశువుల అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్,నాయకులు యిజనగిరి శివప్రసాద్,వీరంరెడ్డి దొరబాబు,నైనాలశెట్టి బృహత్,గంగిశెట్టి ప్రసాద్,పశు సంవర్ధక శాఖ జేడీ కాంతారావు,చిక్కం బాలచంద్ర యోగేశ్వర్,పశు వైద్యాధికారులు ఈ సతీష్ కుమార్,సాయి కృష్ణ ,టీవీ కళ్యాణి,పంచాయతీ కార్యదర్శి ఆర్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు ఓపిడిఆర్ సంపూర్ణ మద్దతు



**బెల్లంపల్లి ఏప్రిల్ 22(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7,000,ఆర్టీసీ బస్సులు కలవు ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించి జేబీఎం ప్రైవేటు సంస్థ ఆధీనంలో నడుస్తున్నాయి. అంతేకాకుండా ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పీఆర్సీ చెల్లించాలి,కానీ ఇప్పటికి పది సంవత్సరాలు గడుస్తున్నా రెండు దఫాలు చెల్లించాల్సిన పీఆర్సీ చెల్లించకుండా గత నాలుగు నెలలుగా ఆర్టీసీ కార్మికులతో ఎలాంటి సంప్రదింపులు చేయకుండా వారిని మానసిక పరిస్థితిలోనికి దింపారు.10 సంవత్సరాల కాలం నుండి రావలసిన పీఆర్సీ కనీసం ఒక దఫా అయిన చెల్లించాలని,గత నాలుగు నెలలుగా ఆర్టీసీ కార్మికులు విన్నవించుకున్న పట్టించుకోకుండా చోద్యం చేసినారు. ఇంతే కాకుండా స్త్రీలకు సంబంధించి మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం ప్రవేశపెట్టిన ప్రభుత్వం బస్సులను పెంచే విషయంలో తన నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రభుత్వ ఆధీనంలో తీసుకొని నడిపించాలి,అలాగే ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్లకు,విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి,అలాగే మూత్రశాలలు కూడా నిర్మించాలి. ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికులకు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని ఆర్టీసీ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెను నివారించే చర్యలు గైకొనాలని, అంతేకానీ కాంట్రాక్టు డ్రైవర్లు కండక్టర్ల కోసం పత్రిక ప్రకటనలు చేయడం వారి నీతిమాలినతనానికి నిదర్శనం, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయకుండా వారి సమ్మెను విచ్ఛినం చేయడానికి పత్రిక ప్రకటనలు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపీడిఆర్)రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని అంబాల మహేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు...

# దోమకొండ బాలికల రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**విద్యార్థినులతో మమేకమై ఆశయాలు తెలుసుకున్న కలెక్టర్..**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** ఎదోమకొండ: కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ బుధవారం దోమకొండ మండలంలోని బాలికల రెసిడెన్షియల్ వసతిగృహాన్ని సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు విద్యార్థినులతో మమేకమై, ఒక్కొక్కరితో మాట్లాడి వారి ఆశయాలు, లక్ష్యాలను తెలుసుకున్నారు. "మీరంతా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలి. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి" అని విద్యార్థినులకు సూచించారు. వసతిగృహంలో మెనూ ప్రకారం భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులన్నీ విద్యార్థినులకు సక్రమంగా అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు, పారిశుధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ ని ఆదేశించారు. హాస్టల్‌కు రావడానికి సి.సి. రోడ్డు మంజూరైనప్పటికీ వీధి దీపాలు లేవని ఎంపీడీవో గారు కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ , సంబంధిత జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్, ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడి విద్యుత్ శాఖ సహకారంతో వైరు గుంజి వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పనులను గ్రామ పంచాయతీ నిధులు , జిల్లా కలెక్టర్ నిధులతో వెంటనే పూర్తి చేయాలని సర్పంచ్ గారికి సూచించారు. అదేవిధంగా కాంపౌండ్ వాల్ పడిపోయిన విషయాన్ని గమనించి, దాని మరమ్మత్తు పనులపై జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారితో మాట్లాడి, కాంపౌండ్ వాల్ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, జిల్లా కోఆర్డినేటర్ శివరాములు, ప్రత్యేక అధికారిణి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సుధాకర్, ఎంఈఓ విజయ్ కుమార్, ఎంపీఓ రవికుమార్, ప్రిన్సిపాల్ చైతన్య సుధ, పంచాయతీ కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు మండలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి సీ.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా దామగట్ల గ్రామానికి చెందిన(1) మొల్ల.జాకీర్ అహమ్మద్ కి రూ.90631/-(2) సరస్వతమ్మకి రూ.60758/- మరియు నందికొట్కూరు పట్టణానికి చెందిన(3) వడ్ల.అరుణకి రూ.35000/-(4) నయీమ్ కి రూ.96012(5)లతదేవికి రూ131851/-మంజూరైన చెక్కులను నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం.ప్రసాద్ రెడ్డి,మండల నాయకులు కార్యకర్తలు పట్టణ నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

## సంధిపూడిలో శ్రీ సీతారాముల ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న యువ నాయకులు బండారు సందీప్





**ఆలమూరు,ఏప్రియల్ 22(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం సంధిపూడి గ్రామం అంబేద్కర్ కాలనీ నందు నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు తనయుడు యువ నాయకులు బండారు సందీప్.ఆయన వెంట మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ గూర్చి ర్యాలీ

**వెంకయ్యపాలెం గ్రామంలో**



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల డి ఎర్రవరం సచివాలయం పరిధిలోగల వెంకయ్య పాలెం గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ మరియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించి గర్భవతులు బాలింతలు గర్భవతి తల్లులు కి అవగాహన కల్పిస్తూ అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ టీచర్స్ హెల్పర్స్ గర్భవతులు బాలింతలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ తొందరగా కోలుకోవాలని జగ్గంపేట రావులమ్మ తల్లి ఆలయం నుండి యర్రవరం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేసిన జనసేన నేతలు





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ కి అనారోగ్య సమస్యతో సర్జరీ జరిగిన విషయం అందరికీ తెలిసిందే ఈ సర్జరీ నుండి ఆయన తొందరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో మమేకమవ్వాలని ఈ రాష్ట్ర ప్రజలు అందరి కి మంచి చేసే పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల చల్లని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కొణిదెల ఫ్యామిలీ ఇంటి ఇలవేల్పు అయినటువంటి ఆంజనేయ స్వామి ఆశీస్సులు కొరకు జగ్గంపేట రావులమ్మతల్లి ఆశీస్సులతో జగ్గంపేట నుండి యర్రవరం ప్రసన్నాంజనేయస్వామి వారి పాదాల చెంతవరకు పాదయాత్ర చేయడం జరిగిందని కిర్లంపూడి మండలం బూరుగుపూడి లో పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన టిడిపి, జనసేన, బిజెపి కుటమి నాయకులు ఎర్రవరం ఆంజనేయస్వామి గారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ముగించిన జనసేన నాయకులు ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్, పుష్కర డీసీ కాకిలేటి బాబ్జి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగూలూరి రామ్ దీపు,సొసైటీ డైరెక్టర్ పాలిశెట్టి సతీష్,జగ్గంపేట నియోజకవర్గం ఐటి కోఆర్డినేటర్ సూరపురెడ్డి నరేష్,బూరుగుపూడి నాయకులు రామిశెట్టి రాజు, జిల్లా కార్యదర్శి దేగల విజయ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బలిరెడ్డి గణేష్,గండేపల్లి నాయకులు సత్తి సోమరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరిగోళ్ల రామిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పితాని వీరబాబు,రామవరం వేణుగోపాల్,ఉలిసి శ్రీనివాస్, తాతజి,సింహాద్రిపురం నాయకులు దోగన్నేశ్వర రావు, మొగిలి వెంకట రమణ, జవ్వది నానీ,జగ్గంపేట నాయకులు మండపాక శ్రీరామ్,సోమవరం నాయకులు ఏనుగుపల్లి శ్రీనివాస్,వాసిరెడ్డి శ్రీను, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణా నది జలాల విడుదలపై పోతిరెడ్డిపాడులో కె.ఆర్.ఎం.బి చైర్మన్ ఆరా...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు సమీపంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను కృష్ణా నది నిర్వహణ బోర్డు (కె.ఆర్.ఎం.బి) చైర్మన్ సుబ్రాంగ్ షూ బిశ్వాస్ సందర్శించి క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు.రెండో రోజు పర్యటనలో భాగంగా ఆయన అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తూ,కృష్ణా జలాల విడుదలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రెగ్యులేటర్ వద్ద ఉన్న గేట్ల సంఖ్య,వాటి పనితీరు,ప్రస్తుతం విడుదల అవుతున్న నీటి పరిమాణం వంటి అంశాలపై వివరాలు సేకరించారు.నీటి విడుదల లెక్కలు సక్రమంగా నమోదవుతున్నాయా లేదా అన్న దానిపై కూడా అధికారులను ప్రశ్నించారు.కె.ఆర్.ఎం.బి వాటా ప్రకారం నీటి పంపిణీ జరుగుతోందా అనే విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.అదేవిధంగా ప్రాజెక్టు పనుల పురోగతి,అమలులో ఉన్న సమస్యలు,నిధుల విడుదల పరిస్థితి వంటి అంశాలపై కూడా చైర్మన్ ఆరా తీశారు.నీటి వినియోగం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,లెక్కలు ఖచ్చితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు!

**ఏపీ సగర రాష్ట్ర డైరెక్టర్ ఎల్వి. ప్రసాద్...**



**పత్తికొండ ఏప్రిల్ 22 అఖండ భూమి న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా గురువారం శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సగర/ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్వి. ప్రసా ద్ తెలిపారు. బుధవారం పత్తికొండ పట్ట ణంలోని ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరె డ్డిలను శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉ త్సవాలకు రావాలనిడైరెక్టర్.ఎల్వి. ప్రసా ద్,పత్తికొండ సగర /ఉప్పర సంఘం స భ్యులతో కలిసి ఆహ్వానించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ భువి నుండి దివికి గంగను తీసుకువచ్చిన మహర్షి శ్రీ భగీరథ మహర్షి అని, అలాం టి గొప్ప మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా నిర్వహించుకోవడం చాలా సంతో షంగా ఉందన్నారు.రాష్ట్రంలోని సగరు లు/ఉప్పరులు ఏకమై శ్రీ భగీరథ మహ ర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఉప్పర సంఘం అధ్యక్ష, ఉపా ధ్యక్షులు ఎస్.యు.వెంకటేశ్వర్లు,యు. బాలప్ప,గౌరవ అధ్యక్షులు టీచర్ నర సింహమూర్తి, ట్రెజరర్ నరసింహమూర్తి, సభ్యులు తిమ్మప్ప,రవి,నాగరాజు, హరీ ష్,ప్రసాద్,నాగేష్,వీరాంజనేయులు, పె ద్దయ్య,తిమ్మప్ప,నాగేష్,నాగరాజు,మ ల్లి,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 23-04-2026

## బీజేపీ పార్టీ నుండి కామారెడ్డి మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికల కోసం బిజెపి నాయకులు నామినేషన్ లు దాఖలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణ పురపాలక సంఘం కో ఆప్షన్ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ప్రజా ప్రతినిధుల కోటా కోసం మాజీ కౌన్సిలర్ లు బుధవారం నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో పెద్దబోయిన ప్రవీణ్, హన్మండ్ల మానస, విశ్రాంత గెజిటెడ్ ఉద్యోగి ప్రభాకర్ రెడ్డి, మైనారిటి కో ఆప్షన్ సభ్యులుగా షైక్ వసీమ్, నసీమ్ భేగం లు నామినేషన్ దాఖలు ఉన్నారు.

## పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం

పేదల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....





**ఆలేరు ఏప్రిల్ 22.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పెదోల్లను సమాజంలో సగర్వంగా తలెత్తుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామ సర్పంచ్ సిరిమర్తి రేణుక నరసయ్య అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మదనపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పిల్లలమర్రి లావణ్య భాస్కర్ గృహ ప్రవేశం సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ శశిరేఖ సుదర్శన్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఊట్కూరి సురేష్ గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కడకంచి శ్రీలత కృష్ణ, తమ్మడి అంజయ్య, ఊట్కూరి అంజయ్య, కుర్రి సాయికుమార్, కడకంచి రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లు నోముల వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నం సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.....

## మాజీ ముఖ్యమంత్రి కన్నుమూత



**హైదరాబాద్ ఏప్రిల్ 22. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు (90) కన్ను మూశారు. హైదరాబాద్ లోని ఐసియు లో వృద్ధాప్య సమస్యలతో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం కన్నుమూశారని హాస్పటల్ వర్గాలు తెలిపాయి. 1984 లో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గుండె సంబంధిత సమస్యల చికిత్స కోసం అమెరికా వెళ్లినప్పుడు, నెలరోజులు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. నెల రోజులకే భాస్కర్ రావు ప్రభుత్వం కూలి పోయింది. రాష్ట్రంలో అతితక్కువ కాలం ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తిగా ఆయన నిలిచారు.

## మృతుని భౌతికదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గొంగిడి




**యాదగిరిగుట్ట ఏప్రిల్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని బాహుపేట గ్రామ సర్పంచ్ కౌడే మహేందర్ పితృమూర్తి కౌడే లక్ష్మయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్రెడ్డి బుధవారం నాడు భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి క్యామ మల్లేశంతో కలిసి లక్ష్మయ్య పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి, నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ వాణి




**యాదగిరిగుట్ట ఏప్రిల్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డుకు చెందిన న్యాలపట్ల నిర్మల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ బుధవారం నాడు నిర్మల నివాసానికి వెళ్లి, ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. తదనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు నరసింహ గౌడ్, చింతకింది రాజు నేత, అనంతుల శివ గౌడ్, గొర్ల నరేష్ నేత, గుర్రం శివ నేత, చెడుపు శ్రీను నేత, వినయ్ నేత, మార్గం మధు నేత, సతీష్ బట్, పల్లె పార్టీ బాలరాజు, భక్త కన్నప్ప, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు,మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



**భువనగిరి ఏప్రిల్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాడు గ్రామ సర్పంచ్ కాటిక జంగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్లమాస రాజు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సింగిల్ విండో అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు....

# శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మహమ్మద్ అలీ షబ్బీర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తి వాతావరణం నడుమ పలు అభివృద్ధి కార్యక్రమాలు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఆలయ ఆవరణలో దాతల సహకారంతో నిర్మించిన కాలక్షేప (ఆశీర్వచన) మండపాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ప్రారంభించారు. అలాగే భక్తుల నివాసార్థం నిర్మించిన గృహాల ప్రారంభోత్సవం నిర్వహించడంతో పాటు పలు కాటేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. గత సంవత్సరం శంకుస్థాపన చేసిన పనులకు ఏడాది వ్యవధిలోనే ప్రారంభోత్సవం జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ పాత కమిటీ అధ్యక్షులు , పాలకవర్గ సభ్యుల పదవీకాలాన్ని మరో మూడు సంవత్సరాల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా శనిగరం కమలాకర్ రెడ్డి కొనసాగుతుండగా, సభ్యులుగా బండారి యాదగిరి రెడ్డి, గట్టగోని రామ గౌడ్, కొత్త కాపు రాజారెడ్డి, పాత లక్ష్మీరాజ్యం, ఎర్రబోయిన దేవయ్య, కందాడి బాల్ రెడ్డి, కర్రోల్ల శంకర్ గౌడ్, నల్ల అంజయ్య, చింతల నర్సింలు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ, చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎంతో మహిమగలదని, స్వామివారి అనుగ్రహంతోనే తనకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కలిగిందని తెలిపారు. మతభేదాలు లేకుండా భక్తి భావంతో సేవ చేయడం తన అదృష్టమని పేర్కొన్నారు. మండుతున్న ఎండల్లో కూడా భారీ సంఖ్యలో వచ్చిన భక్తులను స్వాగతిస్తూ, ఆలయానికి రోడ్డు మరియు విద్యుత్ సౌకర్యాలు కల్పించడం తనకు లభించిన భాగ్యమని అన్నారు. చైర్మన్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి విశేషంగా జరిగిందని ప్రశంసిస్తూ, అందుకే ఆయనను తిరిగి చైర్మన్‌గా నియమించామని తెలిపారు. ప్రతి ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపోతుందని, కోరికలు కోరిన వారికి స్వామివారు వరప్రదుడిగా నిలుస్తారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నర్సింగరావు, రమేష్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసి నాయక్, దేవరాజ్ గౌడ్, సుతారి రమేష్, తిరుమల గౌడ్, బల్యాల సుదర్శన్, ఐరెని నరసయ్య, రాజగౌడ్, గంప ప్రసాద్, గోనే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజ చైతన్యం సాధ్యం అవుతుంది

– డా. ఏ. పున్నయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎకనామిక్స్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** విద్య ద్వారానే సమాజ చైతన్యం సాధ్యం అవుతుందని డా.అక్కినపల్లి పున్నయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్,ఎకనామిక్స్ అన్నారు. భిక్నూర్,సౌత్ క్యాంపస్ లో మహనీయుల జయంతి సందర్భంగా సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా డా. ఏ. పున్నయ్య హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవజీవన పరిణామ క్రమంలో అనేక రూపాల్లో వివక్షత, అణచివేత ఉండేదని అన్నారు. ఆ వివక్షతకు,అణచివేత లకు పరిష్కార మార్గాలు చూపిన మహనీయులు మనందరికీ ఆదర్శం అన్నారు.ఆ మహనీయుల జయంతులు జరపడం నేటి తరానికి వారి ప్రాముఖ్యతను తెలియజేయడం అందరి కర్తవ్యం అన్నారు.ఈ సమాజం ఉన్నంతవరకు జయంతులు జరపాల్సిందేనని అన్నారు.క్రీస్తు శకం 3 వ శతాబ్దం లోనే సోక్రటీస్ ,అరిస్టాటిల్ లాంటి తత్వవేత్తలు ప్రశ్నించడం నేర్చుకోవాలని సూచించారని,ఆ ప్రశ్న ద్వారానే జ్ఞనం జనిస్తుంది అన్నారని తెలిపారు. వారి సిద్ధాంతాల వెలుగులోనే మహాత్మా జ్యోతిరావు పూలే అసమానతలను,వివక్షలను ప్రశ్నించి వాటికి పరిష్కారం విద్యనే అని గుర్తించి బడుగు,బలహీన వర్గాలకు విద్యను అందించే కృషి చేశారని అన్నారు. మహిళా విద్యా ప్రాముఖ్యత గుర్తించి తన భార్యను ఉపాధ్యాయురాలిగా తీర్చి దిద్ది మహిళా విద్యకు మార్గం చూపారని అన్నారు.అందుకే మొదటి దేశ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నే ఈ దేశ చదువుల తల్లి అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే భావాలను ఆకళింపు చేసుకొని డా.బి.ఆర్ అంబేద్కర్ విద్య ప్రాముఖ్యత తెలుసుకొని ఉన్నత చదువులు చదివారని గుర్తు చేసారు. దేశంలోని సగం భాషలను అంబేద్కర్ నేర్చుకున్నారు తెలిపారు. సుమారు 32 డిగ్రీ లు పొందారని ,అందుకే ఆయన మేధో ప్రతిభను గుర్తించి రాజ్యాంగ రచన బాధ్యతలు అప్పగించారని అన్నారు. రాజ్యాంగం ద్వారా వివక్ష తీరే మార్గాన్ని సూచించారని తెలిపారు. రాజ్యాంగం లోని 3 వ ఆర్టికల్ లో చిన్న రాష్ట్రాల ఏర్పాటు గురించి చేర్చి తెలంగాణ లాంటి రాష్ట్రాల ఏర్పాటుకు మార్గం సుగమం చేశారని కొనియాడారు. అది ఆయన దార్శనికతకు నిదర్శనం అన్నారు. అలాగే డా. జగ్జీవన్ రామ్ ఈ దేశంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. బడుగు వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాల రూపకల్పనలో ఆయన భాగస్వామ్యం ఉందని అన్నారు. ఇలా ముగ్గురు మహనీయులు ఇదే నెలలో జన్మించి ఈ దేశ అభివృద్ధిలో,అసమానతలను రూపుమాపడంలో ప్రత్యేక కృషి చేశారు కాబట్టి ఈ నెలను మహనీయుల నెల గా గుర్తించారని అన్నారు.వారు చూపిన మార్గాన్ని అనుసరించి విద్యార్థులు ఉన్నత చదువులు చదివి,చైతన్యం అయ్యి అసమానతలను పోగొట్టే విధంగా ఎదగాలని అన్నారు.మరో వక్త ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ ముగ్గురు మహనీయులు సామాజిక సంస్కరణల కోసం కృషి చేశారని, వారిని గుర్తు చేసుకోవడం మన కర్తవ్యం అన్నారు. కేవలం గుర్తు చేసుకోవడం మాత్రమే కాదు వారి మార్గం అనుసరిస్తూ ,వారి బోధనలను అనుసరిస్తూ గొప్ప చదువులు చదవాలని అన్నారు. అంబేద్కర్ పుస్తకాలను చదవటానికి చాలా ప్రాముఖ్యత ఇచ్చారని దీన్ని ఆదర్శంగా తీసుకొని పుస్తకాలు చదవాలని పిలుపునిచ్చారు. వారికి నివాళి అర్పించడం అంటే వారి మార్గంలో నడవటమే అని సూచించారు. ఈ కార్యక్రమం ను ~~~ డా. సరిత పిట్ల సమన్వయం చేశారు. అధ్యాపకులు డా.మోహన్ బాబు మాట్లాడారు. సోషల్ వర్క్ హెడ్ డా.అంజయ్య బందేల ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డా. జి .సునీత, అధ్యాపకులు డా.జి.లలిత,డా.హరిత లక్కరాజు,డా.ప్రతిజ్ఞ, డా.సవిత,డా.కవిత తోరణ్,డా.రమాదే వి,డా.నర్సయ్య,డా.కనకయ్య, శ్రీకాంత్ గౌడ్,డా.పోతన్న,శ్రీకాంత్, డా.మహిపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమ్మెకు ఎంసిపిఐ(యూ)పార్టీ సంపూర్ణ మద్దతు

ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులకేమో జీతాలు పెంపు – ప్రజలకోసం కష్టపడే కార్మికులకేమో పిఆర్సి బకాయిలు లేవా

ఆర్టీసీ కార్మికుల న్యాయం పరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

ఎంసిపిఐ(యూ)పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్




**బెల్లంపల్లి ఏప్రిల్ 22(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కొత్త బస్టాండ్ ఎదుట ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమ్మెకు మద్దతుగా బుధవారం ఎంసిపిఐ(యూ)పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.అనంతరం ఎం సిపిఐ(యూ)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు మాట్లాడుతూ...అర్ధరాత్రి నుండి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్మికుల తమ న్యాయమైన నిబంధన సాధన కోసం సమ్మెలోకి వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరి కారణం అనే సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ద్వంద్వ విధానాన్ని (మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(యునైటెడ్)తెలంగాణ మంచిర్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.తెలంగాణ సాధన ఉద్యమంలో సకల జనుల సమ్మెలో ఆర్టీసీ కార్మిక వర్గం యొక్క పాత్ర అమోఘం అని అలాంటి పోరాట వర్గం యొక్క డిమాండ్లను సానుభూతితో ప్రభుత్వమే చొరవ తీసుకొని పరిష్కారం చూపకుండా సమ్మెకు వెళ్లే విధంగా నియంతృత్వంగా వ్యవహరించడం కనీసం ప్రజాస్వామిక చర్య కాదని గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ సమ్మెలు రోజుల తరబడి సాగి ఆ ప్రభుత్వం యొక్క నియంత వైఖరి వలన ఆర్టీసీ కార్మికులు గుండెలు ఆగి చనిపోయిన చరిత్ర మున్ముందు ఉందని కావున కాంగ్రెస్ ప్రభుత్వం మొండికి పోకుండా సమ్మె నివారణకు కార్మికులతో తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్స్ చేయాలని ఏంసిపిఐ(యూ)మంచిర్యాల జిల్లా కమిటీ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.

**డిమాండ్స్..**

1,ఆర్టీసీనీ ప్రభుత్వ రంగ సంస్థగా ప్రకటించి తక్షణమే వెల్లిన ప్రక్రియ పూర్తి చేయాలి.

2 ఆర్టీసీలో యూనియన్లు పునరుద్ధరణ చేసి తక్షణమే ఎన్నికలు ప్రజాస్వామిక పద్ధతుల్లో నిర్వహించాలి.

3,వేతన సవరణ పిఆర్సి బకాయిలు, రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి.

4,ఆర్టీసీలో ఎలక్ట్రానిక్ బస్సులు పెంచడాన్ని తక్షణమే ఉపసంహరణ చేయాలి.వీటితో పాటు కార్మికులు పెట్టిన డిమాండ్లను మానవతా కోణంలో పరిష్కారం చేయాలని సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని ఇంకా ఆర్టీసీ కార్మికుల ప్రతి ఒక్క డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఎంసిపిఐ(యూ)పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,పోలోజు రామకృష్ణ,తోగరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు...

# పార్థివ దేహంపై పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన బీర్ల




**యాదగిరిగుట్ట ఏప్రిల్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని భాహుపేట గ్రామ సర్పంచ్ కౌడే మహేందర్ పితృమూర్తి లక్ష్మయ్య అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య బుధవారం నాడు లక్ష్మయ్య నివాసానికి వెళ్లి, ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆడ సానుభూతిని వ్యక్తం చేశారు. లక్ష్మయ్య పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి, సైదాపూర్ ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కూటికోసం, కూలి కోసం, సామాజిక భద్రత కోసమే కార్మికుల ఆందోళన



**ఆలేరు ఏప్రిల్ 22. (అఖండభూమి న్యూస్):** దేశ రాజధాని న్యూఢిల్లీ కి సమీపంలో గల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడాలో కార్మికులు చేసిన ఆందోళన, అనంతరం జరిగిన ప రేరిణామాలను జాగ్రత్తగా పరిశీలించాలి. మూల సమస్య గురించి అతి తక్కువ సమాచారం మాత్రమే తెలుగు మీడియాలలో ప్రచురితం అయ్యింది. ప్రభుత్వ వర్గాలు ఆరోపించిన మేరపూరిత కోణానికి మాత్రం సంచలనాత్మక కథనాలు ప్రత్యక్షం కావడం బాధాకరం. పారిశ్రామిక, కార్పొరేటు రంగాలకు ప్రతీకాత్మకమైన కేంద్రంగా ప్రసిద్ధి చెందిన నోయిడాలో అనేక చిన్న, పెద్ద పరిశ్రమలలో పనిచేసే కార్మికులు పదివేల నుండి, 11 వేల రూపాయల నెల వేతనం పొందుతూ, 12 గంటల పాటు పనిచేస్తున్నారనేది మనందరినీ కలిసి వేసిన విషయం. ఆ కార్మికులు తమకు సాధారణార్థంలో న్యాయమైన వేతనాలను ఇవ్వాలని అడగలేదు, పక్కనే ఉన్న హర్యానా రాష్ట్రం పరిధిలోకి వచ్చే పరిశ్రమంలో ఇచ్చే వేతనాలు ఇవ్వాలని ఒక అసమానతలు మాత్రమే ప్రశ్నించిన విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. బహుశా ఇటువంటి ఉద్యోగ భద్రత లేని సర్వీసులలో ఉన్న ఆ కార్మికులు, 40000 మందికి పైగా ఒక్కటై వీధుల్లోకి రావడం గమనార్హం. చెల్లాచెదురుగా వేరువేరు పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, ఎవరో ఒకరు కూడగట్టనిదే ఎట్లా ఐక్యంగా పోరాడగలరు అనేది ప్రశ్న. తప్పనిసరిగా ఎవరో ఒకరు చొరవ తీసుకొని ఉంటారు అనేది అందర్నీ ఆలోచింపజేస్తున్న విషయం. అతి పెద్ద సంఖ్యలో నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పుడు, ఆ సందడిలో ప్రమాదవశాత్తు కానీ, ఎవరైనా దూకుడు ప్రదర్శించినందువల్ల గాని, లేదా, ఎవరైనా దురుద్దేశంతో వ్యవహరించినందు వల్ల కానీ, విధ్వంసకాండ జరిగే అవకాశం ఉంది. నోయిడాలో కూడా అదే జరిగింది. కార్మికులు, వాళ్ల నాయకులు మాత్రం ఆ తమన కాండ విద్వాంశాలతో తమకు సంబంధం లేదని చెబుతున్నారు. కార్మికులు కనీస వేతనాల సమస్య ఆందోళనగా ముందుకు రాకముందే ప్రభుత్వం స్పందించి, పరిష్కరించాల్సి ఉంది అనేది అందరి నోటి మాట. నోయిడా లో కనీసం గా బతకడానికి కూడా చాలా వేతనాలు ఇవ్వడం వలన కార్మిక వర్గం పడుతున్న బాధలు వర్ణాతీతం. దేశ ఆర్థిక వ్యవస్థకు, దేశ రాజకీయ రాజధానికి ఆనుకుని ఉండే నోయిడా ప్రతిష్టకు ఈ వేతనాలు భంగకరమని గ్రహించి, యాజమాన్యాల మీద చర్య తీసుకుని ఉండవలసింది. డబుల్ ఇంజన్ సర్కార్ తలచుకుంటే అంతటి ధైర్యం చూపలేదా. చివరికి కార్మికుల సంఘటితశక్తిని చూసి, ఎంతో కొంత వేతనాలను పెంచింది. ఆ వెంటనే కార్మికులలో వచ్చిన చైతన్యం మార్గాలపై చర్యలు మొదలుపెట్టింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కార్మికుల ఆందోళనలో అనేక పరాయి హస్తాలను చూపింది. మార్చి 31 తర్వాత భారతదేశంలో నక్సలైట్లు లేకుండా చేశామని ప్రగల్బాలు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నక్సలైట్లను. మరింత దిగజారి పాకిస్తాన్ ప్రేరణలను ఆరోపించింది. కార్మికుల నాయకులను అరెస్టు చేసింది, దొరికని వారిని పట్టుకునేందుకు రివార్డులు సైతం ప్రకటించి, కార్మిక వర్గ వ్యతిరేకతను చాటుతూ, కార్మిక నాయకులపై ఆదిత్య ఆనంద్ అనే అతని కార్మికులను కుట్టపూరితంగా రెచ్చగొట్టాడని చెప్పి, అతనిని తమిళనాడుకు వెళ్లి మరి అరెస్టు చేసింది. భవిష్యత్తులో కార్మికులు, రైతులు, ఉద్యోగులు భవిష్యత్తులో తమ సమస్యల మీద ఉద్యమించదలిస్తే, ఎటువంటి ఆరోపణలను, నిర్బంధాలను ఎదుర్కోవాల్సి వస్తుందో కాషాయ ప్రభుత్వం తనదైన తరహాలో రుచి చూపించింది. ప్రజల ఉద్యమాలు శాంతియుతంగా జరగవలసిందే. భద్రత, బాధ్యత ప్రభుత్వాలదే అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. కానీ అశాంతికి మూలం వ్యక్తి చాకిరికి సమానమైన చాలీచాలని వేతనాలతో ఉన్నదన్న విషయాన్ని గ్రహించి ఉండాలి కదా. నోటిలోకి నాలుగు వేలు వెళ్లే కనీసపు జీవితాన్ని అందించకుండా, పాలక ప్రభుత్వాలు పోలీసులను అడ్డుపెట్టుకొని కొరడాలను ఝలిపిస్తే అది ఎంతకాలం సాగుతుందో పాలకులే గ్రహించాలి. నక్సరిజం మళ్లీ తలెత్తకూడదని ప్రభుత్వాలు ఆశించవచ్చు, సహజమే కానీ మిలిటెన్సీని అనివార్యం చేసే భౌతిక పరిస్థితులు లేకుండా చూడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే అనే కనీస ఆలోచన చేయకుంటే, పోరాటాలు, నక్సలిజం ఎందుకు ఉద్భవించవు. ప్రజల నుండి వచ్చే ప్రతి నిరసనలోనూ, ఆక్రందనలోను, ఆవేదనలోనూ, పిడికెడు బియ్యానికే ఒక మంత్రంలాగా, చైనానో, పాకిస్తాన్ నో, విప్లవ వాదులనో, ఉగ్రవాదులనో చూడడం పాలకుల చేతకానిక్ రాజకీయానికి నిదర్శనం. కార్మికులతో గొంతు కలిపిన సమాజ్వాది పార్టీ, కాంగ్రెస్, మార్క్సిస్ట్ పార్టీ అందరూ విధ్వంసకులేనా అనే విషయాన్ని ప్రభుత్వం ప్రకటించకపోవడం బాధ్యత రాహిత్యం కాదా. నోయిడా లోనే పనిచేసే సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, విద్యార్థులు, కార్మికుల పక్షాన ఆలోచించడం, వారిని సంఘటితం చేయడం ఎలా నేరం అవుతుందో పాలక ప్రభుత్వాలు ప్రకటించాలి. వారు కార్మికులకు బయట శక్తులు ఎలా అవుతారో చెప్పాలి. దేశంలోని కార్మిక సంఘాలలో బయటి నాయకత్వం లేదా అనే విషయాన్ని బిజెపి అనుబంధ కార్మిక సంస్థ అయిన బిఎంఎస్ అనేక పరిశ్రమలలో కార్మికులతో పని చేయించడం లేదా అనే విషయాన్ని కనీసం బిజెపి నాయకత్వం గుర్తించాలి. మరి ఎందుకు కొందరి ప్రమేమే బయటికి అవుతుందో చెప్పలేని నిస్సహాయ స్థితిలో కేంద్ర ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, బిజెపి నాయకత్వం ఉండడం దురదృష్టకరం. రైతుల ఆందోళన ఎక్కడ జరిగిన దేశమంతటా ఒక స్పందన కనిపిస్తుంది అనేది గుర్తించలేని దుస్థితిలో పాలక ప్రభుత్వాలు ఉండడం దురదృష్టకరం. ఎందువల్లనో కార్మికుల విషయంలో మాత్రం అటువంటి సానుభూతి ప్రజల నుండి రావడంలో లోపిస్తుంది. అసంఖ్యాకులైన సాధారణ నిపుణ, అర్థ నిపుణ కార్మికులు ఈ దేశాన్ని నిర్మిస్తున్నారు. వారికి లభిస్తున్న శ్రమ ఫలం ఏమిటో, వారి న్యాయమైన ఆకాంక్షలకు దొరుకుతున్న ప్రతిస్పందన లేనిచో తెలుసుకోవడం దేశ ప్రజలుగా మనందరిపై ఉన్న బాధ్యత. ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేసే పాలక ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు ఎన్నికల అనంతరం కార్మిక వర్గ అభివృద్ధి కోసం దృష్టి సారించడం లేదో బహిరంగంగా ప్రకటించాలి.

## భూమి మన బతుకు శ్వాస మంజుల పత్తిపాటి




ఏప్రిల్ ఇరవై రెండు ఉదయం ఉదయ బానుడి తొలి కిరణాలతో భూమి తల్లి పండుగ మొదలవుతుంది...!

భూమి తల్లి కోసం
ఒక అడుగు ముందుకేస్తే చాలు
మన భవిష్యత్తు పచ్చగా మారుతుంది..!
జూట్ బ్యాగులు చేతిలో పట్టుకుని
పకృతి ప్లాస్టిక్ గాయాల్ని మాన్పుదాం..!
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ
పకృతి మాతకు స్వాగతం పలుకుదాం..!
ఒక చుక్క నీరు ఆదా చేస్తే
ఒక ప్రాణం కాపాడుతాం..!
చిన్న మొక్క నాటి పెంచితే
వందల మంది ప్రాణాలు కాపాడుతాం..!
పట్టణాల నల్లటి పొగమంచు పరుదా మాటున
నక్షత్రాలు చిక్కుకుపోయాయి...!
రాత్రి వేళల్లో వీధుల్లో మనిషి అరిచే వింత అరుపులకు
పకృతి పాడే నిశీధి పాటలు వినిపించడం మానేశాయి...!
అభివృద్ధి అనే పేరుతో
ప్రకృతిని నశింపచేయకు...
చెట్లను నాటి మన భవిష్యత్తు పచ్చగా మార్చు..!
భూమి తల్లిని కాపాడి....
మన రేపటి దీపాల భవిష్యత్తు పచ్చగా మార్చు..!

సమస్త జీవరాశికి ఆహారాన్ని, ఆశ్రయాన్ని ప్రసాదించే నేల తల్లికి వందనాలు! మట్టిని నమ్ముకున్న ప్రతి రైతుకు మరియు పచ్చని ప్రకృతిని ప్రేమిస్తున్న వారందరికీ ప్రపంచ ధరిత్రి దినోత్సవం శుభాకాంక్షలు. మన భూమాతను కాపాడుకుందాం, పచ్చదనాన్ని పెంపొందిద్దాం.

రచన మంజుల పత్తిపాటి( కవయిత్రి) మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

## నందికొట్కూరు మార్కెట్ యార్డు అభివృద్ధికి పూర్వ వైభవం...!!

ఎమ్మెల్యే గిత్త డమార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం.ప్రసాద్ రెడ్డి..!!



**నందికొట్కూరు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** గత ఐదేళ్ల వై.సీ.పీ పాలన నందికొట్కూరు మార్కెట్ యాడ్ అభివృద్ధిని విస్మరించింది.మార్కెట్ యార్డు అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అన్నారు.నందికొట్కూరు పట్టణంలోని మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులతో,మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం.ప్రసాదరెడ్డి సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో చేపట్టి మధ్యలోనే ఆగిపోయిన కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అన్నారు.కొన్ని గోదాములు మరమ్మతులకు గురయ్యా యని,వాటిని రిపేరి చేశామని చెప్పారు.ఏ.సీ గోదాము నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు,మార్కెట్ యార్డ్ మెంబెర్స్,తదితరులు పాల్గొన్నారు.

## పేట రాజకీయాలతో నాదెండ్లకు ప్రత్యేక అనుబంధం

తన రాజకీయ గురువు నాదెండ్ల భాస్కరరావు

నాదెండ్ల మృతికి కవి, రచయిత, సినీనటుడు, దర్శకులు విడదల సాంబశివరావు తీవ్ర సంతాపం





**చిలకలూరిపేట ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):**మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతి అత్యంత బాధాకరమని కవి, రచయిత, సినీనటుడు, దర్శకులు విడదల సాంబశివరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుధవారం విలేకర్ల తో మాట్లాడుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో టీడీపీ పార్టీ వ్యవస్థాపకుల్లో తాను ఒకడనని, అప్పట్లో నాదెండ్ల భాస్కరరావుతో కలసి పలు కార్యక్రమాల్లో పలు పంచుకున్నానని వెల్లడించారు.

**నాదెండ్ల ప్రజాస్వామ్య తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా..**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో ఎన్టీఆర్తో భుజం భుజం కలిపి నడిచిన నాదెండ్ల భాస్కరరావు , చిలకలూరిపేట రాజకీయాలతోనూ విడదీయలేని అనుబంధాన్ని కలిగి ఉన్నారని విడదల సాంబశివరావు గుర్తు చేసుకున్నారు. పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆయన, వ్యూహకర్తగా ఎన్టీఆర్కు కుడిభుజంగా ఉండేవారని సాంబశివరావు పేర్కొన్నారు. 1984లో జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎన్టీ రామారావు ప్రభుత్వంపై నాదెండ్ల భాస్కరరావు తిరుగుబాటు చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఒక పెద్ద సంచలనం. ఆ తదనంతర కాలంలో ఆయన 'ప్రజాస్వామ్య తెలుగుదేశం' పార్టీని స్థాపించినప్పుడు, ఆ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై తాను 1985 ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం నుండి ఆ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచానని సాంబశివరావు వివరించారు. అప్పట్లో నాదెండ్ల చిలకలూరిపేటలో పర్యటించినప్పుడు ప్రజల నుంచి లభించిన స్పందన మరువలేనిదని, ఒక గురువుగా ఆయన తనకు రాజకీయ మెళకువలు నేర్పించారని భావోద్వేగానికి లోనయ్యారు.

**రాజకీయాల్లో చెరగని ముద్ర...**

నాదెండ్ల భాస్కరరావు కేవలం 31 రోజులు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ, తనదైన రాజకీయ ముద్ర వేశారని విడదల సాంబశివరావు విశ్లేషించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలోనూ, ముఖ్యంగా రాజధాని ప్రాంత రాజకీయాల్లో ఆయనది కీలక పాత్ర అని కొనియాడారు. రాజకీయం అంటే కేవలం అధికారం మాత్రమే కాదని, కార్యకర్తలతో మమేకమవ్వడం, ప్రజా సమస్యలపై పట్టు కలిగి ఉండటం అని ఆయన నమ్మేవారని చెప్పారు. చిలకలూరిపేట ప్రాంతంలోని పాతతరం రాజకీయ నేతలకు నాదెండ్ల గారితో ఉన్న వ్యక్తిగత పరిచయాలు, సాన్నిహిత్యం నేటికీ కొనసాగుతుందని వెల్లడించారు. ఆయన మృతితో తెలుగు రాష్ట్రాలు ఒక సీనియర్ మేధావిని, అనుభవజ్ఞుడైన రాజకీయ నేతను కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని సాంబశివరావు ఆకాంక్షించారు.



## చేనేత పరిశ్రమకు జీవం పోసిన హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

చేనేత ఉపాధిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలను ఉపసంహరించుకోవాలి....

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు డిమాండ్....

**మోత్కూర్ ఏప్రిల్ 22. (అఖండభూమి న్యూస్):** చేనేత పరిశ్రమ పొట్ట కొట్టే ఈ టెండర్ విధానాన్ని రద్దుచేసి, గురుకుల విద్యాసంస్థలతో సహా రాష్ట్రమని అన్ని ప్రభుత్వ విభాగాలకు చేనేత వస్త్రాలను తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ రివర్స్ సొసైటీ లిమిటెడ్ (టెస్కో) ద్వారానే కొనుగోలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడం చేనేత పరిశ్రమకు జీవం పోయడమేనని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయి చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు ఉన్నాయని అన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి, ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ఈ టెండర్ ద్వారా చేనేత ఉపాధిని దెబ్బతీసే చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు. ప్రభుత్వ శాఖలు, విద్యా సంస్థలకు, ప్రభుత్వ హాస్పిటల్లో డిస్కో ద్వారా, ఇతర చేనేత సంఘాల ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని ఇప్పటికే జీవో స్పష్టంగా ఉన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. డిస్కో ద్వారా కొనుగోలు చేయమని అధికారిక ధ్రువీకరణ ఇచ్చిన అనంతరం ఇతర మార్గాలలో కొనుగోలు చేయవచ్చని కోర్టు స్పష్టంగా ప్రకటించిందని చెప్పారు. ఈ టెండర్ విధానాన్ని రద్దు చేస్తూ, డిస్కో ద్వారానే కొనుగోలు చేయాలని హైకోర్టు తీర్పు చేనేత పరిశ్రమకు జీవం పోయడమే కాక, చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా ఉందని చెప్పారు. హైకోర్టు తీర్పును ఆయన స్వాగతించారు. ప్రభుత్వం చేనేత కార్మికుల ఉపాధికి నష్టం కలిగించే విధానాలను మార్చుకోవాలని రిమాండ్ చేశారు. లేకుంటే చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వ విధానాల వ్యతిరేకంగా పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకుడు జెల్ల నాందేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల బంధు, ప్రయాణికులకు ఇక్కట్లు



**ఆలేరు ఏప్రిల్ 22. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం అర్ధరాత్రి నుండి ఆర్టీసీ బస్సులను బందు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీతో ఆర్టీసీ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకుల చర్చలు విఫలం కావడంతో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టినట్లు తెలిపారు. ఉద్యోగుల సమ్మెతో బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించనుంది. సమ్మె నోటీసులు ఇచ్చి 42 రోజులు సైతం పూర్తి కావడంతో ఉద్యోగులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. సమ్మె నోటీసు ఇచ్చిన 42 రోజుల తర్వాత ప్రభుత్వం చర్చలకు పిలవడం కార్మిక హక్కుల ఉల్లంగనేనని పలువురు ఆరోపిస్తుంద్రు. తమ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లినట్లు నేతలు చెబుతున్నారు. గత డిమాండ్లనే అమలు చేయాలని కోరినప్పటికీ ప్రభుత్వం ముందుకు రాకపోవడం దురదృష్టకరం. ఐఏఎస్ అధికారితో కమిటీ వేసి, చర్చలు జరుపుతూ కాలక్షేపం చేయడంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల ఎన్నికలు, ప్రజల డిమాండ్కు సరిపడా బస్సులను ఆర్టీసీ నడపాలని ఉద్యోగులు కోరుతున్నారు. చర్చల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయడం ఉపసంహరించుకోవాలని అన్నారు. అర్ధరాత్రి నుండి చేపట్టిన సమ్మె యధావిధిగా కొనసాగుతుందని, ఎవరి ఒత్తిళ్లకు తలగ్గే ప్రశ్నే లేదని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఆర్టీసీ సమ్మెను విరమింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీల నాయకుడు డిమాండ్ చేస్తున్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

సబ్ జైలు, బాలసదనం ఆకస్మిక తనిఖీ నిర్వహిం చిన జడ్జి.





**పత్తికొండ ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తు న్న ముద్దాయిలు సత్ప్రవర్తనతో మెల గాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండలో ఆయన ఉదయం సబ్ జైలును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైదీలు ఎన్ని రోజులుగా శిక్ష అనుభవి స్తున్నారు,వారికి న్యాయవాదులు ఉ న్నారా లేదా అనే విషయాలపై ఆరాతీ శారు.అనంతరం ఖైదీలో అందిస్తున్న ఆ హారాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్జితోపాటు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి జోష్ణ దేవి, డిసిపి ఓ శారద,లోక్ అదాలత్ సిబ్బంది రాఘ వేంద్ర తదితరులు పాల్గొన్నారు.అనంత రం బాలసదనం చేరుకొని అక్కడ పిల్ల లకి అందిస్తున్న ఆహారాన్ని,వారి వస తులను పరిశీలించారు.

## మానవత్వం చూపిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి- ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**ఏలేశ్వరం, ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం సి.రాయవరం మరియు భద్రవరం గ్రామాల్లో ఉపాధి కూలీలకు ఉపశమనం కలిగించే కార్యక్రమం జరిగింది.సీత ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు ఈ మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) స్వయంగా కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.వేసవి కాలంలో శరీరానికి చల్లదనం కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామరాజు వర్మ,ఏపివో నాయకులు పలివెల శ్రీనివాస్,తాజా మాజీ సర్పంచ్ కూనపురెడ్డి సుబ్బారావు,ఏపీఓ సురేష్ బాబు,పంచాయతీ అభివృద్ధి అధికారులు పి మణికంఠ,పి సతీష్ కుమార్,ఉపాధి హామీ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.


## సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి. శ్రీనివాసులు మృతి




**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి. శ్రీనివాసులు ( 60 ) అనారోగ్య కారణాలతో ఈ రోజు మరణించడం తీవ్ర విషాదకరం. ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి, ముఖ్యంగా సిపిఎం మరియు కార్మిక ఉద్యమాలకు తీరని లోటుగా సిఐటియు జిల్లా నాయకత్వం "వశ్రీఅజూవిద్యార్థి దశ నుంచే వామపక్ష అభ్యుదయ భావాలను అంగీకరించి, జీవితాంతం ప్రజా ఉద్యమాలకు అంకితమై అనేక పోరాటాలలో చురుకుగా పాల్గొన్నారు. న్యాయవిద్యను అభ్యసించి, ప్రజల హక్కుల కోసం వినియోగిస్తూ సమాజానికి సేవ చేశారు. గుంతకల్ మున్సిపల్ కౌన్సిలర్గా పనిచేసి ప్రజా సేవలో నిలిచారు. సిపిఎం నాయకుడిగా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కార్మిక వర్గాల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. చివరి శ్వాస వరకు తన నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడిన యోధుడు కామ్రేడ్ శ్రీనివాసులు గారు. ఆయన చేసిన సేవలు కార్మిక వర్గానికి చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఆయన ఆశయాలను ప్రస్తుత కార్మిక వర్గం ముందుకు తీసుకెళుతుందని సిఐటియు జిల్లా నాయకత్వం వెల్లడించింది. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్.వి. నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, జిల్లా కోశాధికారి ఎం. నాగమణి కామ్రేడ్ శ్రీనివాసులు మృతిపై తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఇర్రిపాకలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా రైతులకు పిఎండిఎస్ విత్తనాల సంచుల పంపిణీ




**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రైతులకి రుతుపవనాల వర్షం రాకముందే పొడి వాతావరణంలోనే విత్తనాలు వెదజల్లే పద్ధతి, పిఎండిఎస్ ని సిఫార్సు చేసి దానిలో 32 రకాల పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు అందించడం జరుగుతుంది. జీలుగా జనము మినుము పెసర నువ్వులు అలసందలు మొదలగు వివిధ రకాల వివిధ జాతుల పంట విత్తనాలను తగుపాళ్లల్లో కలిపి పిఎండిఎస్ కిట్ తయారు చేయడం జరుగుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయం విభాగం సిబ్బంది రైతులకి అలవాటు చేస్తూ గ్రామాల్లో ప్రదక్షిణ క్షేత్రాలు నిర్వహిస్తున్నారు . ఈ సంవత్సరం పెద్ద ఎత్తున ఈ పచ్చిరొట్ట విత్తనాలు వేసవి కాలంలోనే వెదజల్లే పద్ధతిని రైతులకి విస్తృత స్థాయిలో పరిచయం చేయడానికి వ్యవసాయ శాఖ కూడా సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు చేపడుతోంది. ఇర్రిపాక గ్రామంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై రైతులకు పిఎండిఎస్ విత్తనాల సంచులను అందజేశారు. దీని ద్వారా భూసారం పెరగడంతో పాటు భూ ఉపరితలంపై వేడి తగ్గి భూమిలో సూక్ష్మక్రముల వృద్ధి జరిగి పంట పొలాలు సారవంతం అవుతాయి. ఈ విధానాన్ని జగ్గంపేట గండేపల్లి ఏలేశ్వరం ప్రత్తిపాడు నాలుగు మండలాల్లోనూ కూడా అమలు చేస్తున్నట్టు జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు గరిమెల శ్రీనివాస్ తెలిపారు. గొల్లల గుంట గ్రామంలో జగంపేట మండలానికి కావలసిన 2500 ప్యాకెట్లు తయారు జరుగుతోందని రైతులకు 8 కిలోల విత్తనాలు సంచి 500 రూపాయలకి అందిస్తున్నామని జగ్గంపేట మండల వ్యవసాయ అధికారి నరసింహ తెలియజేశారు రైతులకి ప్రకృతి వ్యవసాయం పాటించాలంటే కావాల్సిన కషాయాలు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది నిర్వహించే ప్రాథమిక వనరుల కేంద్రంలో లభిస్తాయని ప్రకృతి వ్యవసాయ నిపుణుడు అప్పలస్వామి రైతులకు తెలియజేశారు. ప్రస్తుత సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు ఉండొచ్చు అన్న అంచనాతో వీటి వినియోగం తప్పనిసరి అని గౌరవ శాసనసభ్యులు సూచించారు.

## కొత్తమల్లంపేటలో బడి పిలుస్తుంది కార్యక్రమంతో ఇంటింటికీ ఉపాధ్యాయుల సందేశం


ప్రభుత్వ పాఠశాలల్లో చేరితేనే నాణ్యమైన విద్య -- అవగాహన కార్యక్రమం

విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందడుగు వేయాలని తల్లిదండ్రులకు పిలుపు




**గొలుగొండ ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కొత్తమల్లంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు 'బడి పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతో పాటు అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు సమానంగా డిజిటల్ తరగతులు, మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలను కల్పిస్తోందని వివరించారు. అలాగే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలకు హాజరై మంచి విద్యను అభ్యసించాలని, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొత్తపాలెంలో శ్రీ గంగా పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం



**మాచవరం ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలోని శ్రీ గంగా పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి వారి 21వ వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలు గురువారం స్థానిక శివాలయం ఆవరణలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ బుధవారం తెలిపారు. ఈ కళ్యాణ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని ఇప్పటికే భక్తులకు అన్ని రకాల ఏర్పాటు చేశామన్నారు. అలాగే స్వామివారి కళ్యాణ వేడుకలు పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు కొత్తపాలెం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు క్రీడా పోటీ నిర్వాహకులు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కొత్తపాలెంలో జరిగే ఈ కళ్యాణ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు తీసుకోవాలని దేవస్థాన కమిటీ కోరారు ఇప్పటికే దేవాలయానికి ప్రత్యేక విద్యుత్తు అలంకరణలు ఏర్పాటు చేశారు

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## వడదెబ్బపై అప్రమత్తం అవ్వాలి ప్రజలకు పిహెచ్సి వైద్యాధికారి డా. శ్యామ్ హెచ్చరిక

-ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు తప్పనిసరి

-లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యసహాయం పొందాలని సూచన



**గొలుగొండ ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శ్యామ్ కుమార్ ప్రజలు వడదెబ్బ నుంచి రక్షణ పొందేందుకు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గత వారం రోజులుగా ఎండల తీవ్రత గణనీయంగా పెరిగిందని, ఈ పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. వడదెబ్బ అనేది శరీర ఉష్ణోగ్రత 41 డిగ్రీల సెల్సియస్ లేదా 105 ఫారెన్‌హీట్ కంటే ఎక్కువగా పెరిగినప్పుడు సంభవిస్తుందని ఆయన తెలిపారు. వడదెబ్బకు గురైనప్పుడు నీరసం, తల తిరగడం, మాట తడబడటం, చర్మం పొడిబారడం, తీవ్రమైన దాహం, మూత్రం పసుపు రంగులో రావడం, మూత్ర విసర్జన సమయంలో మంట, ఎండవేడిమిలో సొమ్మసిల్లిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా, తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా తల కప్పుకునే వస్త్రాలు ఉపయోగించాలని సూచించారు. తగినంతగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలని చెప్పారు. కాటన్ దుస్తులు ధరించడం మంచిదని, నల్లటి లేదా గాఢ రంగు దుస్తులను నివారించాలని సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లని నీడ ప్రదేశానికి తరలించి, శరీరాన్ని తడి గుడ్డతో తుడవడం ద్వారా వేడిని తగ్గించాలన్నారు. బాధితుడు అపస్మారక స్థితిలో ఉంటే ఆలస్యం చేయకుండా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య చికిత్స అందించాల్సిందిగా కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బను సులభంగా నివారించవచ్చని వైద్యాధికారి తెలిపారు.

## జన సైనికులు ఎన్నారై మేకల నాగేశ్వరావును ఆదర్శంగా తీసుకోవాలి

రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి



**ప్రత్తిపాడు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామానికి చెందిన జనసేన నాయకుడు ఎన్నారై మేకల నాగేశ్వరరావు జనసేన పార్టీకి చేసిన సేవలను జనసైనికులు ఆదర్శంగా తీసుకోవాలని జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి) అన్నారు. బుధవారం లంపకలోవలో ఏర్పాటు చేసిన ఎన్నారై మేకల నాగేశ్వరరావు తండ్రి మాధవరావు ఇటీవల కాలంలో మరణించడంతో ఎన్నారై నాగేశ్వరావును మేడిశెట్టి సూర్య కిరణ్ పరామర్శించి ఓదార్చారు. ఎన్నారై నాగేశ్వరరావు తండ్రి మాధవరావు మరణం పార్టీకి, స్థానిక గ్రామానికి తీరని లోటు అని వారి కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పార్టీలో ఎన్నారై నాగేశ్వరరావు సేవలు ప్రశంసనీయమన్నారు. గ్రామం లో జనసేన పార్టీ తరఫున చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కరణం సుబ్రహ్మణ్యం, న్యాయవాది లింగంపల్లి శివకుమార్, చక్కపల్లి నవీన్, చీకట్ల రాంబాబు, గంటా విష్ణు, చీమల శ్రీను, పంది చిట్టిబాబు, నియోజకవర్గ స్థాయి జనసేన నాయకులు, మండల పార్టీ శ్రేణులు మరియు అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొని మాధవరావుకు ఘన నివాళులర్పించారు.

## ప్రత్తిపాడు మండలంలో నేడు విద్యుత్ అంతరాయం

**ప్రత్తిపాడు, ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో 11 కెవి శాంతి ఆశ్రమం ఫీడర్ పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. శాంతి ఆశ్రమం,వెంకటనగరం,యూజే పురం,వాకపల్లి,పోతులూరు గ్రామాల్లో ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనుంది.కొత్త లైన్లు ఏర్పాటు,మరమ్మత్తులు, అలాగే లైన్‌కు తగిలే చెట్ల తొలగింపు పనులు చేపట్టనున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం విషయాన్ని ప్రజలు గమనించి,విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వీరభద్ర రావు కోరారు.

## మోదీపై దుర్భాషలాడిన మల్లీ కార్జున ఖర్గే చిత్రపటం దహనం చేసిన బీజేపీ నాయకులు



**పత్తికొండ ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో,మండల అధ్యక్షుడు కరణం నరే ష్ నాయకత్వంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.భా రత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పై కాం గ్రెస్ పార్టీ జాతీయఅధ్యక్షుడు మల్లికా ర్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,పత్తికొండలోని నాలు గు స్తంభాలు వద్ద ఖర్గే చిత్రపటాన్ని ద గ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ అధికార ప్రతినిధి బ్రహ్మయ్య మా ట్లాడుతూ భారత దేశ ప్రధానిని ఉగ్రవా దులతో పోల్చడం అత్యంత దురదృష్ట కరం మని అన్నారు.ఇటువంటి వ్యాఖ్య లు ప్రజాస్వామ్య విలువలను అవమా నించే చర్యలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు.బీజేపీ ఎప్పటి కప్పుడు దేశ గౌరవాన్ని కాపాడటానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవర్ధన్ నాయు డు, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రా మాంజనేయులు,అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ నాగేష్ , మండల ప్ర ధాన కార్యదర్శి మాలేకర్ వీరేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రవీంద్ర, పందికోన గోపాల్, ఓబిసి మండల ప్రధా న కార్యదర్శి భగవాన్ రావు, గోరంట్ల కరణం చంద్రన్న తదితరులు పాల్గొన్నా రు.

## సూపుల.రామచంద్రారెడ్డికి నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి ఘన నివాళి...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల మండలం భీమవరం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు సూపుల.రామచంద్రారెడ్డి బుధవారం మృతి చెందారు.రామచంద్రారెడ్డి మరణం సమాచారం తెలియగానే నంద్యాల ఎం.పీ,టీ.డీ.పీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్,బైరెడ్డి.శబరి భీమవరం గ్రామంకు వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.రైతు సమస్యలు,కుందూనది పరిరక్షణకు,రాయలసీమ ఉద్యమంలో మా నాన్న బైరెడ్డి.రాజశేఖరరెడ్డి వెంట నడిచిన పోరాడారని,రామచంద్రారెడ్డి మరణం తీరనిలోటు అని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపి సానుభూతి ప్రకటించారు.

## తన ప్రమాణస్వీకారానికి ఎమ్మెల్యే సత్యప్రభను ఆహ్వానించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి

ఇటీవలే ఆయన అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులిగా నియామకం



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యుడిగా ఈనెల 24న జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రముఖులను ఆహ్వానించినట్లు నూతనంగా నియమితులైన అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి తెలిపారు.బుధవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులను,వారి కుమారుడు అనీష్ నెహ్రూను కలిసి అన్నవరంలో నిర్వహించనున్న ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా పాలచర్ల నాగేంద్ర చౌదరిని ఎమ్మెల్యే సత్యప్రభ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ ఈనెల 24న అన్నవరంలో జరిగే తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గంలోని టిడిపి,జనసేన,బిజెపి కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆశీర్వదించాలని కోరారు.

## రాచపల్లిలో నందీశ్వర విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం నందీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పాల్గొని నందీశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు.గ్రామ మాజీ సర్పంచ్ బుద్ధరాజు గోపిరాజులు కూడా పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందటంతో పాటు ప్రజల మధ్య ఐకమత్యం బలపడేందుకు దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సారిపల్లి అర్జునమూర్తి,అప్పలరాజు, వెంకటరమణ,నాగబ్బాయి,చక్రం,సోమరాజు,గోవిందు,సత్తిబాబు పాల్గొన్నారు.అలాగే సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని,సొసైటీ అధ్యక్షుడు సత్యంశెట్టి సీతబాబు,ఏఎంసీ వైస్ చైర్మన్ సుంకర సోమరాజు,కారే రామకృష్ణ, దాట్ల వాసురాజు,చెలంకూరి భాను,సారిపల్లి లోకేష్,మిరియాల శ్రీను,అడ్డాల త్రిమూర్తులు,యువ నాయకులు కొప్పన నాని తదితరులు హాజరయ్యారు.మండల వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్ కూడా ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.

## ముచ్చుమర్రి ఎస్సై నరేంద్రకి కృతజ్ఞతలు తెలిపిన పగిడ్యాల గ్రామస్తులు....!!




**నందికొట్కూరు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని ముచ్చుమర్రి ఎస్సై నరేంద్రకి పగిడ్యాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం రోజు డయల్ 112 ద్వారా పగిడ్యాల గ్రామానికి చెందిన 7 సంవత్సరాల బాలిక కనిపించకుండా పోయినట్లు ఫిర్యాదు వచ్చింది అన్నారు.అయన ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వెంటనే ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ నరేంద్ర మరియు సిబ్బంది కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని పగిడ్యాల గ్రామంలో మరియు పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది అన్నారు.తదనంతరం,ఆ బాలికను ఆమె స్నేహితురాలి ఇంటిలో సురక్షితంగా గుర్తించి,బాలికను ఆమె తల్లికి అప్పగించడం జరిగింది అన్నారు.సమస్యను త్వరగా చేదించి నందుకు ముచ్చుమర్రి ఎస్సై నరేంద్రకి పగిడ్యాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఉన్నత అధికారులు ముచ్చుమర్రి ఎస్సై నరేంద్రని,సిబ్బందిని అభినందించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్దురాలు మృతి



**పుల్లల చెరువు ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం గ్రామం మరియు మండలం, ఇజ్రాయేల్‌పేటకు చెందిన, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న కొర్రపోలు మరియమ్మ ౦/శీ అబ్రహం, 74 ఏళ్లు, ఎస్.సి.-మాదిగ కులం అను ఆమె





మానసికస్థితి బాగోలేక ఇబ్బంది పడుతున్నట్లు, బుధవారం న రాత్రి 1 గంట సమయములో ఇంటిలో నుండి బయటకు వచ్చి, యర్రగొండపాలెం నుండి మాచర్ల వైపు నడుచుకుంటూ వెళ్తుండగా---ఆమె పుల్లల చెరువు మండలం కొమరోలు పంచాయతీ లోని మూలమడుగు తండా గ్రామ సమీపములోనికి చేరకున్న తరువాత రాత్రి సుమారు 2 నుండి 5 గంటల సమయం మధ్యలో ఒక గుర్తుతెలియని వాహనం డ్రైవర్ తన వాహనాన్ని అత్యంత వేగంగా మరియు నిర్లక్ష్యంగా నడుపుతూ ఆమెను ఢీకొట్టాడు. ఫలితంగా, ఆమెకు తీవ్రమైన గాయాలై, అక్కడికక్కడే మరణించారు.

## అమలాపురంలో దళిత నాయకుల నిరసన ఎమ్మెల్సీ అనంతబాబును వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితులను శిక్షించాలి

- అమలాపురంలో ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ నేతృత్వంలో ధర్నా

సాక్షులకు సుపారీ.. బెదిరింపులు.. అనంతబాబు ఆటలు సాగనివ్వం - అమలాపురంలో దళిత నాయకుల హెచ్చరిక

**అమలాపురం ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నల్లవంతెన వద్ద వైఎస్సార్సీపీ నేత అనంతబాబును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి దళిత నాయకులు మరియు దళిత సోదరులు భారీ నిరసన చేపట్టారు. రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ అనంతబాబు తన మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్ష్యాలను తారుమారు చేయడానికి తీవ్రమైన కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కోర్టులో తమకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపేస్తామని, డబ్బులు తీసుకుని వివేకంగా ఉండాలని, లేనిపక్షంలో శవాలు కూడా దొరకవని సాక్షులను అనంతబాబు భయపెడుతున్నారని వారు ఆరోపించారు ఈ కేసును నీరుగార్చడానికి సాక్షులకు 3 లక్షల రూపాయల సుపారీ ఆశ చూపించి, ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అడ్వాన్స్‌గా బలవంతంగా అందజేశారని, ఈ విషయం మృతుడు సుబ్రహ్మణ్యం తమ్ముడు వీధి నవీన్ ద్వారా




బయటకు వచ్చిందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో దళితులపై దాడులు పెరిగాయని, హంతకులను కాపాడటమే వైసీపీ నైతికతగా మారిందని నేతలు విమర్శించారు. గతంలో పోలీసులు ఉద్దేశపూర్వకంగానే సాక్ష్యాలను దాచిపెట్టారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిట్ విచారణలో అనంతబాబు మరియు ఆయన భార్య లక్ష్మీదుర్గ ప్రమేయం స్పష్టంగా తేలిందని వివరించారు. అనంతబాబు నేర చరిత్రను చూసి సుప్రీంకోర్టు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేసిందని, నిందితుడితో పోలీసులు కుమ్మక్కయ్యారని ఘాటు వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అప్పటి అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2022లో సుబ్రహ్మణ్యాన్ని అతి దారుణంగా కొట్టి చంపి, ఆ మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసి, దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని వారు గుర్తు చేశారు. సాక్ష్యాలను



తారుమారు చేస్తూ పరారీలో ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబును తక్షణమే అరెస్ట్ చేసి, బాధితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా దళిత నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరరావు, అయితాబత్తుల రాజశేఖర్, అయినవిల్లి మండల టిడిపి అధ్యక్షులు వస్కా శ్యామ్, లిగల్ సెల్ అధ్యక్షులు బదుగు భాస్కర జోగేష్, డాక్టర్ సెల్ అధ్యక్షులు గెల్లా అశోక్, మోర్తా సత్తిబాబు, కుసుమ బహుగుణ, నాగబత్తుల ప్రసాద్, కుంచె వెంకన్నబాబు, మందా రాజేష్, అయితాబత్తుల శ్రీనివాసరావు, ముత్తబత్తుల రమణ, కాశీ లాజర్, బదుగు వెంకటేష్, బత్తుల సాయి, విప్పర్తి రమణ, కుంచె రమేష్, నాగబత్తుల బాలసుబ్బారావు, గిడ్ల వెంకటేష్, గెల్లా బాబీ, నక్కా తులసి అంబేద్కర్, గొల్లపల్లి రాజేష్, కుంచె సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## మానవతా సాయానికి శ్రీకారం చుట్టినా బిసి రాజారెడ్డి



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** బీసీ రాజారెడ్డి వారి తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి , కీ.శే బిసి లక్ష్మమ్మ గార్ల జ్ఞాపకార్థం -మానవతా సాయంకు శ్రీకారం చుట్టారు బనగానపల్లె పట్టణంలో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు రూ.10000 మానవతా సాయం మానవతా సాయం కోసం ఏడాదికి రూ.30 లక్షలు కేటాయింపు కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా మానవతా సాయం మా కార్యాలయం నందు మానవత సాయం కోసం ఎవరైనా సంప్రదించవచ్చు మరణ వార్త కుటుంబంలో ఎంత విషాదాన్ని పంపుతుందో మనందరికీ తెలిసిందే. ఆ విషాదం నిండిన కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు మానవత సాయం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. బనగానపల్లె పట్టణం ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు బిసి కుటుంబ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మానవతా సాయం వివరాలను బిసి రాజారెడ్డి వెల్లడించారు. మా తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, కీ.శే బిసి లక్ష్మమ్మ గార్ల జ్ఞాపకార్థం మానవతా సాయం పేరుతో బనగానపల్లె పట్టణంలో ఎవరైనా మృతి చెందితే కష్ట సమయంలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు రూ.10000 నగదు అందజేస్తామన్నారు. తాను పుట్టింది, పెరిగింది, చదివింది అంతా బనగానపల్లె పట్టణంలోనే అన్నారు. తనను ఎంతగానో ఆదరించి, అభిమానించే బనగానపల్లె పట్టణ ప్రజలకు మంచి చేయాలనే సద్దుదేశంతో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ మానవతా సాయం కార్యక్రమం ఉంటుందన్నారు. ముఖ్యంగా బనగానపల్లె పట్టణంలోని వారికి మాత్రమే ఈ మానవతా సాయం వర్తిస్తుందని తెలిపారు. పట్టణంలో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబ సభ్యులు లేదా రక్త సంబంధీకులు ఒకరు మా కార్యాలయం నందు సంప్రదిస్తే వారికి మానవత సాయం కింద రూ.10 వేల నగదును అందిస్తామన్నారు. మృతికి సంబంధించిన వారి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో పాటు పూర్తి వివరాలతో స్వతంత్రంగా ఎవరైనా సంప్రదించవచ్చన్నారు. మృతి చెందిన వారి వయసుతో సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయాలతో సంబంధం లేకుండా కష్ట సమయంలో ఉన్న ఎవరైనా సరే ఉదయం 10 గంటల తర్వాత తమ కార్యాలయం నందు స్వతంత్రంగా సంప్రదించవచ్చని లేదా తెలిసిన వారి ద్వారా అయినా సంప్రదిస్తే వారికి మానవత సాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో బిసి కుటుంబ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ నాణ్యమైన భోజనం అందించటమే లక్ష్యం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట అన్నా క్యాంటీన్ పరిశీలించి భోజనం ఎలా ఉంద అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 22 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసి రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్ లు నిర్మాణం చేసి ఐదు రూపాయలకే మూడు పూటలా భోజనం అందిస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ అతిధి గృహం వద్ద ఏర్పాటైన అన్నా క్యాంటీన్ ఆయన పరిశీలించి భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు రూ.5లకే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఆకస్మిక తనిఖీలు, అన్నా క్యాంటీన్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతోంది అని అన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559